


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 18 పేజీలు


# నేడే మహిళల పూల జాతర





## - నేడు ఎంగిలిపూల బతుకమ్మ

## - 29న సద్దుల బతుకమ్మ

సూర్య, హుజురాబాద్

బతుకమ్మ పండుగ.... తెలంగాణ ఆడపడుచుల పూల పండగ..... భక్తిశ్రద్ధలతో.... ఆనందోత్సాహాల మధ్య ప్రతిపల్లె, ప్రతి ఆడపడుచు జరుపుకునే సాంస్కృతిక పండుగ..... ధనిక, మధ్య తరగతి, పేద అనే భేదం లేకుండా ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు ఆడి, పాడి మనస్ఫూర్తిగా, గుండె నిండుగా జరుపుకునే పండుగ బతుకమ్మ..... 2లో

# శిథిలావస్థలో చేప పిల్లల కేంద్రం

## - పునరుద్ధరణకై ప్రజల డిమాండ్

సూర్య, శంకరపట్నం

కరీంనగర్ జిల్లా కేశవపట్నం శివారులోని పాపయ్య పల్లి దారిలో 1983 లో 66 ఎకరాల్లో కాకతీయ కాలువ దిగువన స్థాపించిన చేప పిల్లల విత్తన ఉత్పత్తి కేంద్రం ఒకప్పుడు తెలంగాణలోనే ప్రముఖంగా వెలుగొందింది. 2 కోట్ల చేప పిల్లల ఉత్పత్తి లక్ష్యంతో ఏర్పాటైన ఈ హేచరి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వేలాది చెరువులు, కుంటలకు చేప పిల్లలను సరఫరా చేసేది. వేలాది మత్స్యకారులకు ఉపాధి కల్పించిన ఈ కేంద్రం బ్రీడింగ్ ఎగుమతిలోనూ ముందంజలో ఉండేది. అయితే 22 ఏండ్ల క్రితం దీనిని చేప పిల్లల కేంద్రంగా మార్చారు. కానీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రెండున్నరేళ్ల క్రితం ఈ కేంద్రం మూతపడింది. ప్రస్తుతం కేంద్రం శిథిలావస్థకు చేరింది. కార్యాలయ భవనం దెబ్బతింది. ఇక్కడ కేవలం ఒక ఎఫ్డీఓ, ఒక అటెండర్ మాత్రమే ఉన్నారు. ఐదుగురు ఫిషర్ మెన్, ఒక ఫీల్డ్‌మెన్, వాచ్‌మన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికారులు నీటి కొరతను మూతపడడానికి కారణంగా చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే పైన కాకతీయ కాలువ, పక్కన చెరువు ఉన్నాయి. ఫిషరి కోసం తవ్విన బావి పూడికపోగా, కాలువ నుంచి నిర్మించిన సిమెంట్ (మిగతా 2లో)





### రియల్ ఎస్టేట్ వ్యాపారి

# దారుణ హత్య

## - హత్యపై కేసు నమోదు

## - వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి



సూర్య, వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నంది కమాన్ చౌరస్తాలో గల నందీశ్వర వెంచర్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేష్ దారుణ హత్యకు గురయ్యాడు. హత్యపై మృతుడి భార్య సిరిగిరి అనిలా ఇచ్చిన ఫిర్యాదు (మిగతా 2లో)



### శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా

## ముస్తాబవుతున్న శ్రీమహాశక్తి దివ్య క్షేత్రం

### - సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు

### అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరగనున్న నవరాత్రోత్సవాలు



సూర్య కరీంనగర్

(వివరాలు లోపలి పేజిల్లో)

# నేడే మహిళల పూల జాతర

సూర్య, హుజురాబాద్

**- బతుకమ్మ పండగ చరిత్ర...**

బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ప్రాచీన కాలం నుండి అనేక చారిత్రక, పౌరాణిక కథలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఆశ్రయిజ శుద్ధ అమావాస్య నుండి దుర్గాష్టమి వరకు బతుకమ్మ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. బతుకమ్మ పండుగ కంటే ముందు తొమ్మిది రోజులపాటు బొడ్డెమ్మ పండుగను జరుపుకుంటారు. ఒక పీఠపై మట్టితో బొడ్డెమ్మను పెట్టి దానిపై చెంబు పెట్టి దాని చుట్టూ తొమ్మిది రోజులపాటు పాటలు పాడుతూ బాలికలు, మహిళలు ఆడుతారు. బొడ్డెమ్మను నిమజ్జనం చేసిన తర్వాత బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది.

**- బతుకమ్మ పండుగ ప్రత్యేకతలు...**

ప్రకృతి, స్త్రీత్వం, దైవత్వంతో ముడిపడిన పండగ బతుకమ్మ.... బతుకమ్మ అంటే జీవితాన్ని బతికించు అని అర్థం. భూమి, నీరు, మానవుల మధ్య సంబంధాల మధ్య జరుపుకునే ఈ పండుగ సాంస్కృతిక వారసత్వాన్ని సూచిస్తుంది. ప్రతి ప్రాంతంలో పండగతో కుటుంబాల కోలాహలం, కలయికలు దర్శనమిస్తాయి. రంగురంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు లయబద్ధంగా కొడుతూ పాటలు పాడుతూ... వలయంగా తిరుగుతూ బతకమ్మను ఆడుతారు.

**- బతుకమ్మలో ఉపయోగించే పూలు...**



పూల పండుగకు ప్రతి రూపమే బతకమ్మ... ఈ బతుకమ్మను పేర్చడానికి మహిళలు బంతి, చామంతి, నందివర్ధనం, గన్నేరు, పట్టుకుచ్చులు, గులాబీ, తంగేడు, గునుగు, గుమ్మడి పూలు వాడుతారు.

**- రోజుకొక బతుకమ్మ....**

మహిళలు పవిత్రంగా గౌరి (దుర్గా దేవి) కి ప్రతిరూపంగా భావించే బతుకమ్మ పండుగను రోజుకు ఒక పేరు ఉంటుంది. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతకమ్మ, నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ (అర్రె%శీ%), ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నెముద్దుల బతుకమ్మ, తొమ్మిదవ రోజు అయిన చివరి రోజు సద్దుల బతుకమ్మ పేర్లతో పిలుస్తారు. సద్దుల బతుకమ్మ రోజున మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతానికి 9 రకాల పిండి పదార్థాలను తయారు చేసి సద్దులలో తీసుకొని వెళ్తారు. కాబట్టి సద్దుల బతుకమ్మ అనే పేరు వచ్చింది. చివరి రోజు బతుకమ్మ ఆడిన తర్వాత వాగులో, చెరువులో కాలువలో నిమజ్జనం చేస్తారు. అనంతరం మహిళలు ఇచ్చుకో వాయనం.... పుచ్చుకో వాయనం.... అంటూ తాము తెచ్చిన వాటిని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ సందర్భంగా నువ్వులు తిని నూరేళ్లు బతుకు... తీపి తిని తియ్యగా మాట్లాడు... అంటూ తాము తెచ్చిన సభ్యులను పంచుతారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా జరుగుతుంది.

**- బతుకమ్మ పాటలు....**

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు పాడుకునే పాటలు తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు అనుగుణంగా ఉన్నాయి.

" ఒక్కేసి పువ్వేసి చందమామ......ఒక్క జాముయాయ చందమామ..."

"ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ.... ఏమేమి కాయప్పునే గౌరమ్మ..."

"రామ రామ ఉయ్యాలో......

రామనే శ్రీరామ ఉయ్యాలో...."

అంటూ అనేక రకాల బతుకమ్మ పాటలు మహిళలు పాడుతూ ఆనందంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం తెలంగాణ మహిళలకు ఆనవాయితీ.

# ఫారెస్ట్ అధికారులను నిర్బంధించిన గ్రామస్తులు

**- ఫారెస్ట్ అధికారుల కనుసన్నాల్లోనే అన్యాక్రాంతం - అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్**

**- సీఐ నచ్చజెప్పడంతో సద్దుమణిగిన వివాదం**

సూర్య రుద్రంగి 01

ఫారెస్ట్ అధికారుల అనధికార అనుమతితోనే మానాల గ్రామం అనుకుని ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని మానాల గ్రామ యువకులు గ్రామస్తులు శనివారం గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు గ్రామస్తులు మాట్లాడుతూ శుక్రవారం రోజున కొంతమంది గుర్తుతెలియని దుండగులు గతంలో నాటిన 15 ఎకరాలలోని నీలగిరి చెట్లను నరికి వేయడం జరిగిందని ఆరోపించారు. అయితే మానాల బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మౌనిక పెద్ద ఎత్తున డబ్బులు దన్నుకుంటూ అర్ధరాత్రి కావలి ఉంటూ చెట్లను దగ్గరుండి నరికిస్తుందని, వెంటనే బీట్ ఆఫీసర్ ను ఉద్యోగం నుండి తొలగించి అటవీ భూములను సంరక్షించాలని వారు డిమాండ్ చేశారు. నీలగిరి చెత్తను నరికిన విషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎండి కలిలోద్దీన్ సిబ్బందితో మానాలకు చేరుకోవడంతో ఆగ్రహించిన యువకులు గ్రామస్తులు వారిని కొద్దిసేపు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. ఎస్సై శ్రీనివాస్ వారితో మాట్లాడి ఫారెస్ట్ అధికారులను కార్యాలయం నుండి బయటకు తీసుకు వచ్చిన యువకులు సమస్య పరిష్కరించేంతవరకు గ్రామం నుండి అధికారులు బయటకు వెళ్ళనివ్వమని వాహనాలకు అడ్డంగా బైఠాయించారు. విషయం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకొని గ్రామస్తులతో యువకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేసిన వారు వినకపోవడంతో కాసేపు గందరగోళం నెలకొంది. కొద్దిసేపటికి శాంతించిన యువకులు గ్రామస్తులు సీఐ వెంకటేశ్వర్లు, ఎఫ్ఆర్ఓ కలలోద్దీన్ అన్యాక్రాంతానికి గురైన అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి వారికి సమస్యను వివరించారు. గత రెండు సంవత్సరాల నుండి విపరీతంగా చెట్లను నరికివేస్తూ, అటవీ భూమిని చదును చేస్తూ, అటవీ ప్రాంతంలో జెసిబి తో బావులు తవ్వి, కరెంటు సిబ్బంది అనుమతి లేకుండా వైర్లు గుంజి, మోటర్లు పెట్టి ఇస్తానుసారంగా ఫారెస్ట్ భూమిని కబ్జా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2023లో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి కి గ్రామస్తులు వినతి పత్రం అందించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవ దంతో అధికారులకు కనుసన్నాల్లోని ఈ వ్యవహారవంతం నడుస్తుందని ఆరోపించారు. ఫారెస్ట్ అధికారులు ఇష్టను రీతిగా డబ్బులు దండుకొని, దుండగులకు సహకరిస్తున్నారని వాపోయారు. శుక్రవారం రోజున ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న మూడు బైకులను ఎవరి అనుమతితో విడుదల చేశారని, ఇంత మొత్తంలో డబ్బు ముట్టిందని, వారి పేర్లు ఏమిటో చెప్పాలని ఎఫ్ఆర్వో ను నిలదీశారు. బీట్ ఆఫీసర్ మౌనికను, వారికి సహకరించిన సిబ్బందిని తక్షణమే ఇక్కడికి పిలిపించాలని, వారి కాల్ డేటా తీసి ఎవరిరెవరితో మాట్లాడుతూ ఎంతెంత డబ్బులు తీసుకున్నారో విచారణ చేపట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సిఐ వెంకటేశ్వర్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించగా అటవీ ప్రాంతంలో అన్యాక్రాంతంగా ఎవరు చెట్లు నరికిన కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, బీట్ ఆఫీసర్ మౌనిక పై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటా మన్నారు. ఆదివారం నుండి అన్యాక్రాంతమైన అటవీ ప్రదేశంలో మొక్కలు నాటి కంచె ఏర్పాటు చేస్తామని, త్వరలోనే మానాల గ్రామం సందర్శించి అటవీ సంపాదన కాపాడడంపై యువతి, యువకులకు ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు, త్వరలోనే మానాలలో అన్యాక్రాంతమైన అటవీ ప్రాంతాన్ని సందర్శిస్తా అని ప్రజలకు యువతులకు హామీ ఇచ్చారు. ఇంకేమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తాము కూడా మీకు సహకరిస్తామని అటవీ భూములు ఎవరైనా చదును చేసిన చెట్లను నరికిన వారిపై ఇకముందు కఠిన చర్యలు ఉంటాయని సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. అటవీ భూములు కాపాడి, పర్యాయవారణాన్ని సంరక్షించుకునేందుకు యువకులు చూపిన చొరవ అభినందనీయమని కానీ శాంతియుతంగా ఏ సమస్యనైనా పరిష్కరించుకోవాలని గ్రామస్తులను యువకులను కోరారు.





## శిథిలావస్థలో చేప పిల్లల కేంద్రం

(మొదటి పేజి తరువాయి)

పైప్‌లైన్ కూడా నిర్వహణ లోపంతో కనుమరుగైంది. ఈ కేంద్రంలో ఒక్కో క్రాప్‌కు 50 లక్షల చేప పిల్లలు, సంవత్సరానికి కోటి చేప పిల్లలను ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంది. స్థానిక అవసరాలతో పాటు చుట్టుపక్కల జిల్లాల సొసైటీలకు కూడా సరఫరా చేయవచ్చు. కరీంనగర్ డిఎఫ్‌వో విజయ భారతి బోరు వేయడం ద్వారా నీటి కొరతను అధిగమించవచ్చని సూచిస్తున్నారు. మత్స్యకారులు కేంద్రాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. గతనెల 12న మత్స్య పారిశ్రామిక సంఘాల సమావేశంలో 1.55 కోట్ల అంచనాతో పునరుద్ధరణ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. స్థానిక మత్స్యకారులు, ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటే కేంద్రాన్ని కోట్లాది చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంగా మార్చవచ్చని ఆశిస్తున్నారు. కేశవపట్నం ఫిషరీకి ఉన్న నీటి వనరులు, స్థలం ఇతర ఫిషరీలతో పోలిస్తే అత్యుత్తమం. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని పునరుద్ధరించాలని మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా మాజీ కార్యదర్శి భూమ సంపత్ అన్నారు. అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షుడు పెసరు కుమారస్వామి, నిధుల కొరత, అధికారుల నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమని, వెంటనే పునరుద్ధరణ లేదా సొసైటీలకు లీజుకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

(మొదటి పేజి తరువాయి)

మేరకు కేసు నమోదు చేశామని వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎస్పి తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి రమేష్ వృత్తిరీత్యా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని, ప్లాట్ విషయమై మాట్లాడాలని ఈనెల 19న వేములవాడ పట్టణానికి చెందిన ఎద్దండి వెంకటేష్ అనే వ్యక్తి ఇంటి నుండి తీసుకువెళ్లాడని, రాత్రి కూడా ఇంటికి రాలేదని, శనివారం ఉదయం తన భర్త దారుణ హత్యకు గురైనట్లు తెలిసిందని, తన భర్త మరణంపై ఎద్దండి వెంకటేష్, సిరిగిరి మురళి, రాధాకృష్ణ, శేషగిరిరావు, రాము, పాస్టర్ వేణు, కుంటయ్య, గంగయ్య మరి కొంతమందిపై అనుమానం ఉందని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్పి తెలిపారు.

## బతికపల్లి లో వివాహిత ఆత్మహత్య

సూర్య పెగడపల్లి



అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బతికపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన మన్నె నీరజ (40) అనే మహిళ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. అనారోగ్య సమస్యలు భరించలేక శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మృతురాలి భర్తమహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న తెలిపారు.

## పారమిత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

సూర్య కరీంనగర్



స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాల లో బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇట్టి ఉత్సవాలను పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు ప్రారంభిచారు. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాద రావు మాట్లాడుతూ భగవంతునికి పుష్పాలతో పూజ చేయడం సహజం కాని మన తెలంగాణలో భగవంతుని పూజకు సమర్పించే పుష్పాలకుపూజ చేయడం గొప్పనైన ఆచారం. వివధ రకాల పూలను ఒక దగ్గర చేర్చి అందులో గౌరమ్మను పసుపుతో ఉంచి పూజించే విధానం చాలా గొప్పది. ఇట్టి ఉత్సవాలలో పాల్గొన్న తల్లుల్లకు బతుకమ్మపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు తెలంగాణా ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద రావు, పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, ప్రాచీ, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజి, ప్రశాంత్, కవితప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పీఠాధిపతులకు ప్రభుత్వ విప్ ఆహ్వానం

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రావాల్సిందిగా శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి,పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ ఈవో రమాదేవి, ఆలయ బృందం శనివారం శృంగేరి జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామి, పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివరాలను





కలిశారు.దక్షిణ కాశీగా విరజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్ర విస్తరణ అభివృద్ధిలో భాగంగా స్వామివారి విజయ యాత్రను పునస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పర్యటన ఉన్నందున స్వామివారులను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇట్టి ఆహ్వానాన్ని మన్నించి వారి ఆశీస్సులను అందజేసి రాజన్న క్షేత్రానికి వచ్చే మాసంలో స్వామివారులు తప్పకుండా వస్తానని వారి ఆశీస్సులను అందజేశారు.గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణపై పలు మార్లు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామీ వారిని కలసి వారి సూచనలు సలహాల మేరకు ఇప్పటికే పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనుల పురోగతిపై స్వామివారికి వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న ఆలయ బృందం శృంగేరిలోని శ్రీ శారద అమ్మ వారిని దర్శించుకొని తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి వెంట రాజన్న ఆలయ ఈవో ఎల్ రమాదేవి, ఆలయ ఇన్చార్జ్ స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్, శృంగేరి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రాధాకృష్ణ శర్మ ఉన్నారు.

## రాజన్న సేవలో ఐపిఎస్ సౌమ్య మిశ్రా

**సూర్య వేములవాడ**



శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్సర్వీసెస్ డాక్టర్ సౌమ్య మిశ్రా దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ముందస్తుగా ఆలయానికి రాగానే అర్చకులు, వేదపండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ స్వామివారి శేషవస్త్రం, అమ్మవారి వస్త్రం,లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.వారి వెంట జైళ్ల శాఖ డిఐజి సంపత్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిన్ రెడ్డి, ఎస్ఐ ఎల్లగౌడ్, ఆర్ఎస్ఐ రాజు, ఆలయ పర్యవేక్షకులు నూగురి నరేందర్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఆలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- డాక్టర్ పూర్ణచంద్రరావు**

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువ తీ-యువకులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,హెూమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులు ఉచితంగా అందిస్తున్నారు.ఈ శిక్షణలో భాగంగా కరీంనగర్ నగునూర్ ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ అనస్తీషియా నిపుణులు డాక్టర్ పూర్ణ చంద్రరావు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు సిపీఆర్ (కార్డి యోపల్మోనరీ రిససిటేషన్) చాలా కీలకమని,అత్యవసర సమయాల్లో వైద్య సాయం అందేలోపే మన చుట్టూ ఉన్నవారు సిపీఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యం నేర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. పాల్గొన్న యువతకు స్వయంగా ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించి,సందేహాలను నివృత్తి చేశారు. సిపీఆర్తో పాటు అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు, సాధారణ గాయాల సమయంలో వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, రక్తస్రావం ఆపే పద్ధతుల గురించి కూడా ఆయన సూచనలు ఇచ్చారు. ఆరోగ్యం, ప్రాణరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర సమాజానికి అత్యంత అవసర మని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, ఆర్గనైజర్ సరిత, ప్రిన్సిపల్ మహేష్, శిక్షణార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూసో బీఎడ్, డీఎడ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు...

**సూర్య బోయినపల్లి**



వెంకట్రావు పల్లిలోని రూసో బీఎడ్ డీఎడ్ ముందస్తు బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో ఆడి పాడి సందడి చేసి, అందరినీ అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దేవేందర్, విద్యార్థులకు బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను వివరించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగలో ప్రతి రోజూ ప్రత్యేకమైన బతుకమ్మలు..ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయ బతుకమ్మ, చివరగా సద్దుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని వివరించారు.ఈ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలను పాఠశాలలో నిర్వహించడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్, అధ్యాపకులు రాజ్ కుమార్, సురేష్, మోహన్, బాలయ్య, మౌనిక, సత్యం, ప్రసాద్, శ్రీనివాస్లు పాల్గొన్నారు.

## ఉపాధి బాటలో ఆగిన నిరుపేద యువకుడి గుండె

**- గోరంటాల యువకుడు హఠాన్మరణం**

**సూర్య గంభీరావుపేట**



ఉపాధి కోసం దుబాయ్ వెళ్లడానికి ఇంటర్వ్యూకు జగిత్యాలకు వెళ్లి తిరిగి వస్తుండగా సంఘం ప్రశాంత్ (28) గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన ప్రశాంత్లది నిరుపేద కుటుంబం. వ్యవసాయ భూమి లేక కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించలేక బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్దామని జగిత్యాలకు ఇంటర్వ్యూకి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కొడిమ్యాల దగ్గర గుండె నొప్పి రావడంతో అక్కడే కుప్పకూలి పోయాడు. వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేసి కరీంనగర్ హాస్పిటల్కు తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య రేణుక రెండు సంవత్సరాల కుమారుడు అద్వైత్ ఉన్నారు. మృతుడు ప్రశాంత్ది నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బరకుటం తిరుపతి, ప్రధాన కార్యదర్శి శని, నరేష్ వర్మ, నాయకులు స్వామి, శంకర్, రాజు, అనిల్, మల్లేష్ తదితరులు కోరారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తుగా బతుకమ్మ పండుగను సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగు రంగుల తీరొక్క పూలచే బతుకమ్మను అందంగా అలంకరించి బతుకమ్మ చుట్టూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అందరిని అలరింపచేశారు.బతుకమ్మ పాటలతో పాఠశాల వాతావరణం ఆధ్యాత్మిక ఉల్లాసంతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో జియం గోపాల్ రెడ్డి,డీజీఎం వెంకట రమణారెడ్డి, ఏజీఎం చైతన్య రావు,ఆర్ ఐ సత్యనారాయణ రావు, ప్రిన్సిపాల్ శాంతి కిరణ్,ఏవో రాజేశం,డిన్ నవీన్,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య చందుర్తి**



మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల, మండలంలోని లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం, జోగాపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం, మల్యాలలోని ప్రతిభ విద్యాలయం పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు నూతన వస్త్రాలంకరణలో తీరక్క పువ్వులను తీసుకువచ్చి ఉపాధ్యాయుల సహాయంతో బతుకమ్మలను తయారు చేశారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొని గౌరమ్మ పాటలతో నిమజ్జనం చేశారు. ఆదివారం నుండి దసరా సెలవులు ప్రారంభం కావడంతో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్ లు పత్తిపాక నాగరాజు, ఏనుగుల కృష్ణ, రాజూరి సద్గుణచారి, కొడగంటి గంగాధర్ లు తెలిపారు. పువ్వులతో దేవుళ్లను పూజిస్తారు కానీ పువ్వులనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రాంతానిది అన్నారు. పాఠశాలలో వేడుకలు నిర్వహించడం ద్వారా పిల్లల స్వయంగా బతుకమ్మ తయారీలో పాల్గొనడంతో బతుకమ్మ తయారీ విధానం చిన్ననాటి నుండే అలవడుతుందని అన్నారు. ఈ కార్యక్రమలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ మండలం నాంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక నిలిచే బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా గాజుల బతుకమ్మను తయారు చేసి ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వత్సల, ఉమాదేవి, రజిత, వినయ్ కుమార్, కమలాకర్ రెడ్డి, సన, శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాణి నికేతన్ హై స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య,ఇల్లంతకుంట**



పూలను పూజించే పండుగ అయిన బతుకమ్మ సంబరాలు వాణి నికేతన్ హైస్కూల్లో, అదే విధంగా మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ముందస్తుగా ఘనంగా జరిగాయి. బతుకమ్మ బ్లూమ్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులు, తల్లులు ఇంటి వద్ద నుండి బతుకమ్మలను తీర్చుకొని వచ్చారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి లయబద్ధంగా పాడుతూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం గ్రామ సమీపంలోని బిక్క వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధిలతోపాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని 5వ వార్డు, 11వ వార్డు ఇందిరమ్మ ఇండ్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల మెప్మా ద్వారా రుణాలు అందజేసే విధంగా



చూడాలని తెలిపారు.ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 400చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు. పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అంది స్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు వినియోగిచు కోవాలని తెలిపారు.నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తిచేయాలనీ తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డు ఆఫీసర్, క్లస్టర్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక...

**- అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక అని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. శనివారం జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో విద్యార్థినులు, అధ్యాపక సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుం దని అన్నారు. గౌరమ్మ పూజ ద్వారా మహిళల ఆధ్యాత్మిక శక్తి, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని, వేర్వేరు రకాల పువ్వులతో బతుకమ్మను అలంక రించడం ప్రకృతి పట్ల గల గౌరవానికి ప్రతీక అని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ మాట్లాడుతూ బతుకమ్మ ప్రతి మహిళకు సంబంధించిన పండుగ మాత్రమే కాకుండా, సమాజాన్ని కలుపుకునే వేదిక అని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ఉత్సవమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేసి వాతావరణాన్ని ఉత్సా హభరితంగా మార్చారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను వలయాకారంలో చుట్టూ ఆడుతూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, లెఫ్టినెంట్ పి.రాజు, గోవర్ధన్,సాయి మధుకర్, కే శ్రీనివాస్,లైబ్రేరియన్ కే సురేందర్, దివ్యరాణి, డాక్టర్ మహేష్,స్వరూప, సుప్రియ, కవిత, రజిత, వేణు, గట్టయ్య,పవన్ కళ్యాణ్, ప్రమోద్, ఏవో అరవింద్, నీరజ గణేష్, ప్రభు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా బతుకమ్మను ఘనంగా నిమజ్జనం చేశారు.



## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

**సూర్య పెగడపల్లి**



మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు సుప్రియ, ల్యాగలమర్రి చెందిన గొల్లపల్లి కిషన్, కీచులాటపల్లికి చెందిన కొత్తపల్లి సత్తన్న, నామాపూర్ గ్రామానికి చెందిన కొత్తూరు రవిలను మృతుల కుటుంబాలను శనివారం మాజీ మంత్రి ఈశ్వర్ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి రమణారావు, లోక మల్లారెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఉప్పులాంచ లక్ష్మణ్, ఇరుగురాల ఆనందం నాగుల రాజశేఖర్ గౌడ్, వెల్మ సత్యనారాయణ రెడ్డి, కాసెట్టి వీరేశం పాల్గొన్నారు.

## తపోవన్ హైస్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల బైపాస్ రోడ్ లోని తపోవన్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు స్వయంగా తంగేడు పూలు,వివిధ రకాల పూలు తీసుకొచ్చి బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో అందరిని ఎంతగానో అలరించారు. తదుపరి ఊరేగింపుగా వెళ్లి పాఠశాల శివారులో గల చెరువులో బతకమ్మ నిమర్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత, కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, కల్చరల్ ఇన్చార్జి దూడ రాజేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**- ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవితరాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతి రోజు భోజనంలో ఒక పూట చిరుధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.అభా కార్డు, అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి కవితరాణి వివరించారు. ఏఎన్ఎం మాదేశి శిరీష మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చాన్నారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి ఆమే వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, ఆశ కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని పలు ఔషధ దుకాణాలపై జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని పలు మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించారు.కొన్ని మందుల నమూనాలను సేకరించి టెస్టింగ్ నిమిత్తం లాబరేటరీ పంపించడం జరుగుతుందని తెలిపారు.అర్హత ఉన్న వైద్యులు రాసిచ్చిన చీటీ మేరకు ఔషధాల అమ్మకాలు చేపట్టాలని అన్నారు.తనిఖీల్లో పలు రకాల రికార్డులను పరిశీలించడం జరిగింది.నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలను విక్రయిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు దుకాణాలను సీజ్ చేసి అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు.



## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో జిల్లా న్యాయమూర్తులు, అధికారులతో సమావేశం నిర్వహించుటకు శనివారం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారను ఆర్ అండ్ బి విశ్రాంత గృహములో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. వీరితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి, జిల్లా ఎస్పి అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘుచందర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**సూర్య మేడిపల్లి/ భీమారం**



మండలంలోని పసునూరు గ్రామంలో మాలోతు సత్య నాయక్ 51 అనే రైతు శనివారం రోజు ఉదయం తన పొలానికి వెళ్లి అక్కడే కోతుల బెడద కోసం అమర్చిన విద్యుత్ తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు కాగా మృతుని భార్య మాలోతు భూమిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య పెగడపల్లి**



తెలంగాణ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండగ ఎంతో ప్రాముఖ్యమైనది. మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, నందగిరి తెనుగువాడ ప్రైమరీ స్కూల్లో శనివారం విద్యార్థులచే ముందస్తుగా సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులతో వివిధ రకాల బతుకమ్మలను తయారుచేసి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆటపాటలతో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయ పండుగలపై ఉపాధ్యాయుల వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి, చాట్ల వెంకటేశం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఫన్ డే' కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి ఆదేశాల మేరకు శనివారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు అధ్యక్షతన 'ఫన్ డే' కార్యక్రమం నిర్వహించగ,ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులతో పాటు క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డా. పి.తిరుపతి విద్యార్థులకు "స్మార్ట్ లక్ష్యాలు" అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ప్రణాళికబద్ధంగా లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యార్థులకు లక్ష్యసాధన మేలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జి బి. భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పట్టణంలోని నందన గార్డెన్స్‌లో నియోజక వర్గంలోని 820 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రెండు కోట్ల అరవై నాలుగు లక్షల ఆరు వేల తొమ్మిది వందల విలువ గల చెక్కులను, 133 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు ఒక కోటి ముప్పై మూడు వేల పదిహేను వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది



విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టడంతో పాటు అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే పథకలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో జమ్మి చెట్లను నాటిన నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయం, శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఆర్డినేటర్ సతీశ్,హరితసేన రాష్ట్ర కోఆర్డినేటర్ చెప్పాల రాజేశ్వరరావు,మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డితో కలిసి ఆలయాల జమ్మి చెట్లను నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఇండియాలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కోట్లాది మొక్కలు నాటి దేశానికే పచ్చదనం పెపొందించడం జరిగిందన్నారు.అలాగే గుడికో జమ్మి చెట్టులో భాగంగా అన్ని ప్రముఖ ఆలయాల్లో జమ్మి చెట్లు నాటుతున్నామని తెలిపారు. అంతరించి పోతున్న చెట్లను కాపాడుకోవడంలో బాగంగా సంప్రదాయంలో బాగంగా జమ్మి చెట్లను నాటడం ప్రారంభించామని, ప్రతి గ్రామంలో ప్రతి ఆలయంలో జమ్మి చెట్లు నాటుతున్నామని వెల్లడించారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకొని చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు ఆడెపు రాజు, సుధాటి కర్ణాకర్ రావు, నిదానపురం దేవయ్య, జూకంటి శిరీష, రంజిత్ రెడ్డి, చెప్పాల శ్రీకాంత్ రావు, జలింగం రఘు, దర్మల రవి ఉన్నారు.

## ప్రగతి పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమైన బతుకమ్మ వేడుకలను రామగిరి మండలం కల్వచెర్ల గ్రామంలోని ప్రగతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో పాఠశాల ఆవరణలో విద్యార్థులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతను గూర్చి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి విద్యార్థులకు వివరించారు.అనంతరం కొలనులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు, విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**సూర్య-సుల్తానాబాద్**



పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని కదంబాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రకాష్ రావు ప్రారంభించారు. గ్రామంలోని రైతులకు చెందిన వివిధ పశువులను పరీక్షించిన పశువైద్యాధికారి రఘుపతి రెడ్డి అవసరమైన టీకాలు వేసి మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అప్పాల తిరుమల, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి యన్. మనోహర్, సూపర్ వైజర్ ప్రేమ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాధిక్, గోపాల మిత్ర సూపర్ వైజర్ జానీ, మల్లెత్తుల తిరుపతి, ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ముద్దసాని సురేష్ రెడ్డి, బండి రాజకుమార్, కోడం రవి, గోస్కుల కొమురయ్య, ఉప్పుల మల్లయ్య, గోస్కుల లక్ష్మయ్య, గోస్కుల ఐలయ్య, రాజయ్య రైతులు పాల్గొన్నారు.

## క్రిసెంట్‌లో అంబరాన్ని అంటిన ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

### - ఆడి పాడిన విద్యార్థినులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల ఆయాజ్ సీఈవో తహబిలాల్ తో పాటు ముఖ్య అతిథులుగా అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలందరూ విలువలు సంస్కృతి సాంప్రదాయాలకు నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తూ జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని క్రిసెంట్ యాజమాన్యాన్ని అభినందించారు.

## ఆదర్శ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య ధర్మారం**

స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించామని ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్ధిని, విద్యార్థులందరూ తమ ఇళ్ల నుండి తీసుకు వచ్చిన వివిధ రకాల పూలు, పసుపు కుంకుమ,పసుపుతో తయారు చేసిన గౌరమ్మ ఇలా మన సంప్రదాయం ప్రస్తుత విద్యార్థులందరికీ తెలిసేలా, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టి పడేలా విద్యార్థులు బతుకమ్మలు తయారుచేశారు. విద్యార్థులు స్వయంగా బతుకమ్మ పాటలను పాడుతూ చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయనీ, బతుకమ్మ పండుగ సందర్భంగా అమ్మాయిలు అందరూ ధైర్యంగా చదువుతో పాటు అన్ని రంగాలలో మంచి విజయాలు సాధించాలని ప్రిన్సిపల్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని ప్రయివేట్ పాఠశాలలో శనివారం నాడు ముందస్తు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మాడల్ హైస్కూల్ సందీపని, స్మార్ట్ కిడ్స్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మాడల్ హైస్కూల్ విద్యార్థులు బతుకమ్మలతో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ పాఠషాలల అధినేత సిరిపురం సత్యనారాయణ. సందీపని ప్లే స్కోల్ కరస్పండెంట్ పుస్కోరి రామారావు,స్మార్ట్ కిడ్స్ పాఠశాల కరస్పండెంట్ మహేందర్,రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎస్సై

**సూర్య ఓదెల**




ఈ నెల 25 నుండి నిజామాబాద్‌లో జరుగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొత్కపల్లి విద్యార్థినిలు ఆళ్ళ శరణ్యరెడ్డి, ఉడుత శ్రీవల్లిలను పొత్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ధీకొండ రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసికోల్లాసానికి ఎంతో దోహద పడుతాయని, విద్యార్థులకు ఆటలపట్ల ఆసక్తి కలిగేలా కృషి చేస్తున PD హరికృష్ణను అభినందించారు.ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య, మాట్లాడుతూ కేవలం చదువు మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో పొత్కపల్లి విద్యార్థులు ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు Y. శ్రీనివాస్, భద్రయ్య, N.శ్రీనివాస్, రఘుపతి, రామకృష్ణ, అమృత కిషోర్, షబానా బేగం, రవి, రవిందర్, పద్మావతి, ఇట్టం శ్రీనివాస్, హరిక్రిష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



8వ కాలనీలో శనివారం తెల్లవారుజామున విషాద ఘటన చోటుచేసుకుంది. సింగరేణి ఉద్యోగి తప్పెట్ల పవన్ కుమార్ (27) తన నివాసముండే సింగరేణి క్వార్టర్స్‌లోని బెడ్‌రూమ్‌లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు మహబూబాబాద్ జిల్లా మల్యాల గ్రామానికి చెందినవాడు. ఏఎల్పీ గనిలో సీనియర్ సర్దార్గా విధులు నిర్వహిస్తున్నాడు. పవన్ కుమార్ ఆత్మహత్యకు గల కారణాలపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు, సిఐ లింగన్న ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని మారేడు గొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ శ్రీ శక్తి ప్రెసిడెంట్ అనిత మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మన సాంప్రదాయాలకు విలువ ఇవ్వాలని విద్యార్థులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా విరాజిల్లుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి దేవి, లయన్స్ క్లబ్ బాధ్యులు రేకులపల్లి సుష్మ, రజిత పవిత్రన్, వేల్పుల సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు

# సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దివ్య క్షేత్రం

**- సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరగనున్న నవరాత్రోత్సవాలు**
**- భవాని దీక్ష స్వీకరణ కోసం వేలాదిగా తరలివస్తున్న భక్తులతో కళ కళ లాడుడుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం..**
**- ఈ నెల 29న సద్దుల బతుకమ్మ, 30న పల్లకి సేవ.. దుర్గాష్టమి, అక్టోబర్ 1న మహార్నవమి, 2న విజయదశమి**
**- ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు అమ్మవారి అవతార వైభవం పై ప్రవచనం, 9 గంటలకు దాండియా**
**- ప్రతి రోజు రాత్రి 10 గంటల నుండి అమ్మవార్ల మహాభిషేకం, అలంకరణ, ఉదయం 8 గంటలకు మహాహారతి**
**- ఉత్సవాలలో పాల్గొననున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్**

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల కోసం శరవేగంగా ముస్తాబవుతున్న మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంపై ప్రత్యేక కథనం.దసరా నవరాత్రి ఉత్సవాలకు సమయం ఆసన్నమైంది. కరీంనగర్ లో కొలువుదీరిన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల వేడుకలకోసం ఏర్పాట్లుశరవేగంగాజరుగుతున్నాయి. ఆలయంతో పాటు దేవాలయ పరిసరాల వీధులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నయి.శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 22 నుండి ప్రారంభమవుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు అక్టోబర్ 2వతేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు.

### భక్తులకు కొంగుబంగారం... కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు

శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులు. నవరాత్రి సమయంలో అమ్మవారిని దర్శిస్తే సర్వ శుభాలను, ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. ఈ నవరాత్రి రోజులలో శ్రీ మహాశక్తి దేవాలయం ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా దేవాలయంలో అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఇప్పటికే మొదలయ్యాయి. వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 రోజుల కోసం నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ, తరిస్తున్నారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం ఇక్కడికి వచ్చే భక్తులలో ఉంది. అందుకే దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఏ రోజు ఏ అవతారంలో, ఏ అలంకరణలో దర్శనమివ్వనున్నారంటే ....

22వ తేదీ, సోమవారంశ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం - ఉదయం 8 గం.లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పూజ, స్వస్తి పుణ్యహవాచనం, గణపతి పూజ, మాతృకపూజ, నాంది, ఆంకురారోపణము, అఖండ దీపారాధనము, సర్వతోబధ్రమండలం, అమ్మవారికి ప్రతిరోజు చతుషష్టి ఉపచారపూజ, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం.సాయంత్రం 6 గం.లకు శ్రీ మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం

23తేదీ, మంగళవారం శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారం ఉదయం 8 గం.లకు శ్రీ గాయత్రీ దేవి పూజ - అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ. ఉదయం 9 గంటలకు సౌందర్యలహరి, కనకధారా స్తోత్ర పారాయణం...

సాయంత్రం 6 గం.లకు లింగార్చన...

24 తేదీ, బుధవారం,శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం ఉదయం 8 గం.లకు శ్రీ అన్నపూర్ణాదేవి పూజ , అమ్మవారికి శాకాంబరీ అలంకరణ.

సాయంత్రం 6 గం.లకు 108 రకాల నైవేద్యాల సమర్పణ

25తేదీ, గురువారం ఉదయం 8 గంటలకు శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ ) పూజ, అమ్మవారికి పండ్లతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహా దుర్గా అమ్మవారికి పుష్పాభిషేకము....

26తేదీ, శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ మహాలక్ష్మి దేవి (స్కంద మాత) పూజ, రూపాయల(కరెన్సీ) తోఅలంకరణ.

సాయంత్రం 6 గం.లకు సామూహిక కుంకుమ పూజలు , తామర



పువ్వులతో లక్ష్మి సహస్ర నామార్చన.

27తేదీ శనివారం ఉదయం 8 గంటలకు శ్రీ లలితాదేవి (కాత్యాయని) పూజ, అమ్మవారికి గాజులతో అలంకరణ.

సాయంత్రం 6 గం.లకు లలితాసహస్రనామ పారాయణం.

28తేదీ ఆదివారం శ్రీ మహా చండీ దేవి - (కాళరాత్రి) పూజ, అమ్మవారికి సూర్య ప్రభ అలంకరణ..సాయంత్రం 6 గం.లకు విష్ణు సహస్ర నామ పారాయణం.

28వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మూలా నక్షత్రం. శ్రీ సరస్వతి దేవి (మహాగౌరీ) పూజ, అమ్మవారికి పూలతోఅలంకరణ, విద్యార్థులచే సరస్వతి పూజ మరియు పుస్తక పూజ

సాయంత్రం 6 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు.

30 వతేదీ మంగళ వారం ఉదయం 8 గంటలకు శ్రీ దుర్గా దేవి (సిద్ధి రాత్రి) పూజ, (దుర్గాష్టమి) అమ్మ వారికి రత్నాలు, దీపాలతో అలంకరణ,

సాయంత్రం 6 గంటలకు అమ్మవారి పల్లకి సేవ, శ్రీ రతన్ కుమార్ శిష్య బృందం చే శాస్త్రీయ ఆలయ నృత్యాలు..

అక్టోబర్ 1వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవీపూజ, (మహార్నవమి), రుద్ర సహిత చండీ హోమము.

సాయంత్రం 7 గంటలకు మహిషాసుర సంహారం

2వ తేదీ ఉదయం 8 శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ,(విజయదశమి), శమీ పూజ.

ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు ప్రారంభం..

అలాగే నవరాత్రి రోజులలో ప్రతిరోజు రాత్రి 7 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బ్ర.శ్రీ. డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే " అమ్మవారి అవతార వైభవం"ప్రవచనం , రాత్రి 9 గంటలకు అమ్మవారి సన్నిధానంలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు.

నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి దర్శనం సర్వ కష్ట నివారణం, మహాపుణ్యదాయకం అయినందున సమస్త హిందూ బంధువులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.





# బాలికలను "స్నేహ" ద్వారా చైతన్యవంతుల్ని చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్నేహ కార్యక్రమం ద్వారా 15 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి వారికి రక్షణ, ఆరోగ్యం, విద్య, ఉపాధి తదితర విషయాల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 15 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలను చైతన్యవంతుల్ని చేసే స్నేహ కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగింది.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలల, కళాశాలల్లో చదివే కిషోర బాలికలతో పాటు గ్రామాల్లో బడి బయట ఉన్న బాలికలను గుర్తించాలని అన్నారు. వీరందరినీ గ్రూపులుగా తయారుచేసి స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సంఘాల్లోని బాలిక సభ్యులకు గ్రామస్థాయిలో



సమావేశాలు ఏర్పాటు చేస్తూ అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో ఉన్న బాలికల రక్షణ,ఉపాధి, చదువు, ప్రభుత్వాలు పథకాలు, కార్యక్రమాలు తదితర రంగాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే ఉత్తమ ఫలితాలు సాధిం చిన మహిళా స్వయం సహాయక సంఘాలతో ఈ బాలిక సంఘాలను అనుసంధానించాలని పేర్కొన్నారు. బయటి బడి బయట ఉన్న వారు చదువు కొనసాగించేలా చూడాలన్నారు. గ్రూపుల ఆవశ్యకత, వాటి వల్ల జరిగే లాభాలు వివరించాలన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, మెప్మా, పోలీస్, విద్య, వైద్య తదితర శాఖలు వీరికి సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు, బాల్య వివాహాల అనర్థాలు, విద్యా ప్రాధాన్యత, పోలీస్ సహాయం, బాలికల్లో రక్తహీనత, పోషకాహారం ప్రాధాన్యత, పొదుపు లాభాలు, స్వీయ అభివృద్ధి వంటి వివిధ రకాల అంశాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, మెప్మా పిడి స్వరూపారాణి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, యువజన క్రీడాధికారి శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బోర్ వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరపాలక సంస్థ రేకుర్తి 20 వ డివిజన్ లోని గల శ్రీ అపర్ణ అమృతేశ్వర మహా శివాలయంలో శనివారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బోర్ వేయించారు. ఇటీవల దేవాలయ అవసరాల కోసం బోరు వేయించాలని ఆలయ కమిటీ బాధ్యులు బండి సంజయ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆలయ అవసరాల కోసం, భక్తుల సౌకర్యార్థం బండి సంజయ్ బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, గౌరవ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నేతలు పాల్గొన్నారు.

## కేశవపట్నం ఏఎస్ఐగా సంపత్ రెడ్డి

**సూర్య శంకరపట్నం**



కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా బండ సంపత్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తుండగా, సాధారణ బదిలీల్లో భాగంగా కేశవపట్నంలోని పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారని తెలిపారు. గతంలో కేశవపట్నం ఏఎస్ఐగా పని చేసిన సుధాకర్ కరీంనగర్‌లోని కొత్తపల్లికి బదిలీ కావడంతో, సంపత్ రెడ్డి ఈ బాధ్యతలను చేపట్టారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో సమర్థవంతంగా విధులు నిర్వహించి, ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని సంపత్ రెడ్డి పేర్కొన్నారు.

## వేదం ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక రాంనగర్ లోని వేదం ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చుకొని తెలుగుతనం ఉట్టిపడే సాంప్రదాయమైన బట్టలు ధరించి ఎంతో ఉత్సాహంతో ఉల్లాసంతో ఆటపాటలతో పాఠశాల పరిసరాలను పండగ వాతావరణంతో నింపేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేశారు.

## పారడైజ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్**



రేకుర్తి లోనే స్థానిక పారడైజ్ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ డా. టి. ఫాతిమా రెడ్డి విచ్చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పూలతో దేవుడిని పూజిస్తాం కానీ పూలనే దేవుడిగా కొలిచే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి ,ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



శాతవాహన యూనివర్సిటీ ముందు గల మహాత్మా జ్యోతి బా పూలే కూడలి సుందరీకరణకు ఇటీవల 15 లక్షల సుడా నిధులు విడుదల చెయ్యగా శనివారం పనులు జరుగుతున్న తీరును సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. పనులలో నాణ్యత పాటించి త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు నరేందర్ రెడ్డి సూచించడం జరిగింది.

## బ్రిలియంట్‌లో బతుకమ్మ సంబరాలు

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో బ్రిలియంట్ మాడల్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ పండగ సందర్భంగా ఘనంగా "బతుకమ్మ వేడుకలు" జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాల్గొన్నారు.

## బ్లూబెల్స్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా హనుమాన్ నగర్ లోని బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ బంతి, మామిడి తోరణాలతో, పూలదండలతో అందంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే ఈ సంప్రదాయాల గురించి తెలుసుకోవడం, వాటిలో పాల్గొనడం అవసరం" అని పేర్కొన్నారు.

## వివేకానంద విద్యా నికేతన్‌లో ధూంధాంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ వేడుకలో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, తెలంగాణ చరిత్ర, సంప్రదాయం ఉట్టిపడే పాటలతో ఆడి పాడారు.విద్యార్థినిల కోలాటం, దాండియా లాంటి విభిన్న నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సంబరాలను ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ కొమరయ్య సౌగాని మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు చాలా చక్కనైన సంతోషాన్ని ఇచ్చే పండుగ బతుకమ్మ అని, ప్రకృతిలో లభించే పూలతో ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆదరణీయం పొందిందని తెలిపారు.బంధాలు,బంధుత్వాలను చిన్న, పెద్దలను ఒక దగ్గరికి చేర్చి ఐక్యతను, సామరస్యాన్ని చాటే గొప్ప పండుగని కొనియాడారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్,ఏవో తుంగాని సంపత్,ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కరీంనగర్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల వివిధ విభాగాల విద్యార్థినులు, అధ్యాపకులు బతుకమ్మలను తయారు చేశారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు సంప్రదాయ వేషధారణలో బతుకమ్మల చుట్టూ చప్పట్లు, పాటలతో బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు.ఈ సందర్భంగా కళాశాల పరీక్షల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కూరగాయలతో చేసిన బతుకమ్మ పలువురిని ఆకర్షించింది. మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డా.రజనీ దేవి, డా.సి.హెచ్. విద్య, డా.ఎన్. రమాదేవి, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ డా. యం. కల్పన, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకురాళ్ళు, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## వ్యాసరచన పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థులకు సైకిళ్ల బహుమతి

**సూర్య కరీంనగర్**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్ నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులు జి.ఋషిగ్న (8వ తరగతి) బాలికల విభాగంలో, జి.రుషికేష్ (8వ తరగతి) బాలుర విభాగంలో విజేతలుగా నిలిచారు. ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విజేతలకు బీఎస్ఏ-హర్కులస్ కంపెనీ ఆధ్వర్యంలో సైకిళ్లను బహుకరించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీలో బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



బతుకమ్మ పండుగను పురస్కరించుకుని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పరీక్షలను ముగించుకున్న విద్యార్థులు సరదాగా సంబరాలను నిర్వహించుకున్నారు. రకరకాల పూలను సేకరించి తరగతుల వారీగా విద్యార్థులు బతుకమ్మలను పేరుస్తూ కార్యక్రమాలను కొనసాగించారు. కార్యక్రమాన్ని పాఠశాలల చైర్మన్ బి. రమణ రావు దీప ప్రజ్వలనతో ప్రారంభించగా, విద్యార్థులు తమ నృత్య గానంతో అలరింపచేసారు. బతుకమ్మ పాటలతో, ఆటలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో హుషారుగా ఆటలాడారు. అనంతరం బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

## సెయింట్ పాల్స్ హై స్కూల్లో బతుకమ్మ సంబురాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



వావిలాలపల్లి, కరీంనగర్‌లోని సెయింట్ పాల్స్ హై స్కూల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.రంగురంగుల పూలతో విద్యార్థులు అలంకరించిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. బతుకమ్మ చుట్టూ విద్యార్థినులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడి పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ ఉత్సవాన్ని మరింత సందడిగా మార్చారు.

# పూల కోసం మార్కెట్‌లో సందడే సందడి

సూర్య, హుజూరాబాద్

మహిళలు భక్తి శ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకల కోసం ప్రజలు పూలు కొనుగోలు చేయడానికి రావడంతో పూవుల దుకాణాలు అన్ని సందడి మారాయి.ఆదివారం జరుపు కునే బతుకమ్మ పండుగ రోజున బతుకమ్మ ను పేర్చడానికి కావలసిన బంతి, చామంతి,గులాబీ, తంగేడు, గునుగు, నంది వర్ధనం, పట్టు కుచ్చులు,గుమ్మడి పూలు కొనుగోలు చేయడానికి ప్రజలు వస్తుండడంతో పూల దుకాణాలు గిరాకీ పెరిగింది.పూల కోసం ప్రజల డిమాండ్ పెరగడం తో పూల వ్యాపారులు పువ్వుల ధరలు పెంచేశారు. పూలు కొనుగోలు తప్పని సరి కావడం తో ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.









# ప్రమాదమని తెలిసినా... తప్పని ప్రయాణం

## - లోలెవెల్ వంతెన ప్రవాహం నుండి వెళ్తున్న వాహనాలు

## - ఎప్పుడు మత్తడి దుంకుతుందో.. ఆగుతుందో. తెలియక ఆందోళన

సూర్య గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం వద్ద ప్రమాదమని తెలిసిన.. తప్పని పరిస్థితులలో వాహనదారులు లో లెవెల్ వంతెన పైనుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు. క్లౌడ్ బరేస్టుతో ఎగువన భారీ వర్షాలు కురుస్తుండడంతో ఒక్కసారిగా భారీగా మత్తడి దూకడంతో లో లెవెల్ వంతెనపై నుండి వరద నీరు వెళ్లడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటు వాహనదారులు ప్రయాణికులు ప్రజలు వాగు దాటుతున్నారు. కామారెడ్డి సిద్దిపేట దుబ్బాక ప్రధాన రహదారి కావడంతో వేరే మార్గం లేక ప్రమాదపు అంచున ప్రయాణం చేస్తున్నాను. ఎగువ మానేరు మత్తడి ఎప్పుడు తగ్గుతుందో ఎప్పుడు పెరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించకపోవడంతో మరో దిక్కు లేక ప్రమాదకరంగా ప్రయాణం కొనసాగిస్తున్న దుస్థితి నెలకొంది.

# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య, వేములవాడ

స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు కొనసాగనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా వేములవాడ పరిధిలోని చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్,



కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో కలిపి 82 ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేస్తారని వివరించారు. ప్రతి రోజూ 10 మంది ప్రత్యేక వైద్య నిపుణులతో ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు.

# వీధి అమ్మకందారులకు చేయూతనివ్వడం అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీధి అమ్మకందారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసి చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.టర్న్ రౌండ్ గ్లోబల్ సర్వీసెస్ నిర్వాహకులు అరవింద వెంకట్ కొత్తపల్లి సహకారంతో కరీంనగర్ రోటరీ ఆధ్వర్యంలో 30 మంది పేద వీధి అమ్మకందారులకు తోపుడుబండ్లను, నలుగురు దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు.కళాభారతి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వనిధి యోజనలో భాగంగా జిల్లాలో అనేకమంది వీధి అమ్మకం ద్వారులకు గుర్తింపు లభించిందని తెలిపారు. వీధి అమ్మకందార్లకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రామ్ ప్రసాద్, చైర్మన్ రమేష్ వంగల, పిడిజె డి.కె.ఆనంద్, ఏడీజే వెంకట కిషన్, జిల్లా అధ్యక్షులు పసుల తిరుపతి, కార్యదర్శి పవన్ కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిందా అంతే సంగతి.

## - మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిందంటూ విచ్చలవిడిగా తవ్వకాలు.

## - భారీ లోడుతో గ్రానైట్ లారీల ప్రయాణం.

సూర్య చిగురుమామిడి

చిగురు మామిడి మండలంలోని సుందరగిరి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిత్యం పైపులైన్లు పగలడంతో త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు.మంచినీటి బావుల నీళ్లను ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు.నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే సుందరగిరి చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. సుందరగిరి చౌరస్తా తోపాటు సమీపంలో నిత్యం మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోవటాలు, వాటర్ లీకేజీ కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.శనివారం చౌరస్తాలో జెసిబిల సహాయంతో పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపి పగిలిన పైప్ లైన్ల ను సరి చేశారు.మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోవడం,పగిలిపోయిన స్థలంలో తవ్వకాలు జరిపి వారి పని చేసుకుని తీసిన గుంతలను మిషన్ భగీరథ అధికారులు



పూడ్చివేసి చేతులు దులుపుకుంటున్నారు.కానీ ఆ గుంతలు వర్షాలకు కుంగిపోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చౌరస్తాలో పెద్ద ఎత్తున తవ్వకాలు జరపడంతో బొమ్మనపల్లి,నవాబుపేట నుండి వచ్చే గ్రానైట్ లారీలతో అక్కడ భారీ ప్రమాదం పొంచి ఉందని,వర్షాల వల్ల వాహనాలు దిగబడి పోయి ప్రమాదాలు జరగవచ్చు అని ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.సుందరగిరి గ్రామ ప్రజలు భగీరథ వాటర్ పైనే ఆధారపడి ఉండడం,నిత్యం పైపులైన్లు పగిలిపోవడంతో త్రాగునీటికి నానా తంటాలు పడుతున్నారు.తాజామాజీ సర్పంచ్ నిర్లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా రక్షిత మంచినీటి బావి నీటిని ప్రజలకు అందించలేకపోతున్నారు.రక్షిత మంచినీటి బావుల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ ఆ నీళ్లను ప్రజలకు అందించడంలో గత ప్రజా ప్రతినిధులు,అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న కెసిఆర్ నీళ్లు తాగుతున్నారే తప్ప,రక్షిత మంచినీటిని బావి నీళ్లను ప్రజలకు అందించాలనే ధ్యాస లేకపోవడం అధికారుల పనితనానికి నిదర్శనం.నిత్యం భగీరథ పైప్ లైన్లు పగిలిపోవడంతో త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని,మంచి నీటి బావుల నీళ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

సూర్య కరీంనగర్



పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి ఓ యువతిని మోసం చేయడమే కాకుండా, ఆమె ఇంటికి నిప్పంటించడానికి ప్రయత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ వన్ టౌన్ ఎస్సై జి.రాజన్న తెలిపారు.ఎస్సై రాజన్న తెలిపిన వివరాల ప్రకారం, పట్టణానికి చెందిన చెక్కిళ్ల శివసాయి అనే వ్యక్తి, హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఓ 24 ఏళ్ల యువతిని పరిచయం చేసుకున్నాడు. శివసాయి తరచూ ఆమెతో ఫోన్‌లో మాట్లాడుతూ పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో గత సంవత్సరం ఆగస్టులో ఆమె నుంచి రెండు తులాల బంగారు చైన్‌ను తీసుకున్నాడు. అయితే, శివసాయి మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకపోవడంతో యువతి అతనికి దూరంగా ఉండటం ప్రారంభించింది. దీంతో ఆగ్రహానికి గురైన శివసాయి ఈ నెల 7న అర్ధరాత్రి తన స్నేహితుడితో కలిసి యువతి ఇంట్లో నిద్రిస్తుండగా, ఇంటి ముందు పెట్రోల్ పోసి నిప్పంటించడానికి ప్రయత్నించాడు. పెట్రోల్ వాసన రావడంతో కుటుంబ సభ్యులు కేకలు వేయగా, నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు చేసి శివసాయిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై రాజన్న వెల్లడించారు. ఈ కేసులో సహకరించిన సిబ్బందిని ఎస్సై అభినందించారు.

# అంగన్వాడీ, భవిత సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అంగన్వాడీ, భవిత సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు,పాఠశాలల్లో గల కిచెన్ షెడ్,సౌచాలయాల నిర్మణాలపై జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడివోలతో సమీక్ష నిర్వహించారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్,సౌచలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిదంగా మార్కౌట్ చేసిన పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించిన భవనాలను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తే దారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శితిలావస్థ లో ఉన్న అంగన్వాడీ భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైనా అంగన్వాడీ కేంద్ర భవనాల పనులు ప్రారంభించాలని కోరారు.స్థల సేకరణ విషయంలో సమస్యలుంటే గ్రామ సభలల్లో తెలియజేయజేసి పరిష్కరించాలని తెలిపారు. పాఠశాల సౌచ్చలయాల నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.రేపటి నుండి దసరా సెలవులు ఉన్నందున అంగన్వాడీ, భావిత సెంటర్లలో పనులను సెలవులు పూర్తయ్యేలోపు త్వరగా పూర్తి చేయాలి.మండలాల వారిగా అధికారులు పలు సమస్యలను కలెక్టర్ కు తెలుపగా పలు సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిడబ్ల్యూవో నరేష్, డిఈవో కే. రాము,ఎంపిడివోలు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మద్దతు తెలిపిన బొడిగె శోభక్క

## - వెంటనే మంజూరు చేయకపోతే ఆందోళనలు తప్పవు - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క

**సూర్యరామడుగు**



దివ్యాంగులకు 6000లకు పింఛన్లు పెంచి మంజూరు చేయాలనిచొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క శనివారం గోపాలరావుపేట గ్రామ పంచాయతీ ముందు నిరసన తెలిపి దివ్యాంగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బొడిగె శోభక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000రు.లు పింఛన్లు ఇస్తాం అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు కావస్తున్న అమలు చేయకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.వికలాంగులు రోడ్ల మీద ధర్నాలు చేసే పరిస్థితి తీసుకచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అనివారిని ఇబ్బందులకు గురి చేస్తే వాళ్ళ ఉసురు తగులుతుందని ఆమె హెచ్చరించారు. వికలాంగుల పోరాటానికి అన్ని వేళలా బీజేపీ పార్టీ అండగ ఉంటుందని,ఆమె హామీ ఇచ్చారు వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు 2000 పెంచాలని,అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో అర్హులైన వారితో కలిసి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్,మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బూత్ కమిటీ అధ్యక్షుడు పల్లపు చిరంజీవి, నాయకులు పీచు రామకృష్ణ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# పేద బ్రాహ్మణ కుటుంబాలకు జీవనోపాధి

## - పేద బ్రాహ్మణులకు నిత్యవసర సరుకులు పంపిణీ
## - బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యులు

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి గ్రామానికి చెందిన చిగురుమామిడి మండల బ్రాహ్మణ సేవా వాహిని గౌరవ అధ్యక్షులు శేషం నరసింహ చార్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యులు ఎలాంటి జీవనోపాధి లేని పేద బ్రాహ్మణ కుటుంబాలకు అండగా వారి జీవనోపాధికి భరోసనిస్తున్నారు. శనివారం మల్కాజ్గిరి లోని మహేంద్ర హిల్స్ ప్రాంతంలో లక్ష్మీ జయగిరి నరసింహ స్వామి దేవస్థానంలో 200 మంది పేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జపాలు, అలాగే పూజలకు సహాయార్థం క్రింద పేద బ్రాహ్మణులను ఆదుకోవడం జరుగుతుంది, ఒంటరి మహిళలు, ఎలాంటి ఆధారం లేని కుటుంబాలను బ్రాహ్మణ సేవా వాహిని కమిటీ చేరదీసి ఆదుకోవడం జరుగుతుంది అన్నారు. వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు ఆరోగ్య రీత్యా మెడిసిన్ సరిపడా చేయడం జరుగుతుందని వెల్లడించారు పేద బ్రాహ్మణులందరికీ సహకారం చేయుటకు సేవా వాహిని కమిటీ ఎప్పుడు ముందుంటుందని చెప్పారు ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని వారికి అండగా తోడునీడగా కమిటీ నిలుస్తుందని చెప్పారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద బ్రాహ్మణులు మా సంస్థ కమిటీని సంప్రదిస్తే పేద బ్రాహ్మణుల బతుకులకు బ్రాహ్మణ సేవా వాహిని కమిటీ భరోసాగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు కొండపల్లి రాకేష్, ఆరుట్ల కేశవాచార్యులు, ప్రాధాన్య కార్యదర్శి భాస్కర వజ్జుల వెంకటేశ్వర శర్మ, సహాయ కార్యదర్శి భువనగిరి సందీప్ శర్మ, సంయుక్త కార్యదర్శి అన్న బోట్ల రాఘవేంద్ర శర్మ, కాటూరి సందీప్ చార్యులు, కార్య నిర్వహణ కార్యదర్శి శేషం శ్రీకర్, ప్రచార కార్యదర్శి నందూరి పవన్, కోశాధికారి పెరవల్లి ప్రవీణ్ శర్మ, గ్రేటర్ కన్వీనర్ నీలం రాజు, మధుసూదన్, గ్రేటర్ సహాయ కార్యదర్శి లంక రాజశేఖర్ శర్మ, యువ వాహిని ప్రధాన కార్యదర్శి కాటూరి వంశీ చార్యులు, మహిళా వాహిని కమిటీ కన్వీనర్ ప్రభ, కార్యదర్శి సునీత, ఉపాధ్యక్షురాలు నాగేశ్వరి దేవి, సహాయ కార్యదర్శి శైలజ, కార్యనిర్వహణ అధికారి వాంగిపురం సంతోషి, సలహాదారులు కళ్యాణి, గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ నర్సమాంబ, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# కల్లెడలో ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం కల్లెడలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్వో రవి ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ రవి బాబు, డిఆర్వో రవి కుమార్, బీట్ ఆఫీసర్లు రవీందర్ నాయక్, ప్రేమ్, ఉపాధ్యాయుడు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేశారు. పాఠశాలల ఆవరణలో బతుకమ్మలను పేర్చి కోలాటంతో ఆడి పాడారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# "అక్షర" పాఠశాలలో ముందస్తు "బతుకమ్మ సంబరాలు"

- "వృత్తాకారం"లో బతుకమ్మ ఆడిన "అక్షర చిన్నారులు"
- సంస్కృతి సంప్రదాయాలకు నిలయం బతుకమ్మ వేడుక
- పాఠశాల చైర్మన్ మినుకుల రాధ మునిందర్
- చూపర్లను ఆకర్షించిన "అక్షర విద్యార్థినిలు"

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గుండి గోపాలరావుపేట గ్రామంలోని అక్షర పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయునిలు విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆట స్థలంలోబతుకమ్మ వృత్తాకారంలో బతుకమ్మ ఆటను ఆడి చూపర్లను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునీందర్ రాధ మాట్లాడుతూసంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలనుదేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మని పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచి బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునిందర్ రాధ మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జట్ల మెరిసిన ప్రదర్శన

- బ్యాడ్మింటన్, చెస్ టోర్నమెంట్లలో రెండో స్థానాలు

**సూర్య కరీంనగర్**



వరంగల్ ఇండోర్ స్టేడియంలో 18 నుండి 20 సెప్టెంబర్ వరకు జరిగిన తెలంగాణ ట్రాన్స్కో, డిస్కం ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్, చెస్ టోర్నమెంట్ ఛాంపియన్షిప్ 2025-26 విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్లలో కరీంనగర్ టీజీఎన్పీడీసీఎల్ జట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానాలను సాధించాయి.బ్యాడ్మింటన్ విభాగంలో మొత్తం 27 జట్లు పాల్గొనగా, వరంగల్ జట్టు మొదటి స్థానాన్ని సాధించగా, కరీంనగర్ టీజీఎన్పీడీసీఎల్ జట్టు రెండో స్థానాన్ని, నిజామాబాద్ టీజీఎన్పీడీసీఎల్ జట్టు మూడో స్థానాన్ని దక్కించుకున్నాయి. కరీంనగర్ బ్యాడ్మింటన్ జట్టులో పి. రామ్మోహన్ రావు, సిహెచ్. సంపత్, జి. శ్రీనివాస్, షేక్ అహ్మద్, బి. శ్రీకాంత్,. రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా చెస్ టోర్నమెంట్లో 15 జట్లు పోటీపడగా, కార్పొరేట్ ఆఫీస్ హైదరాబాద్ జట్టు మొదటి స్థానాన్ని, కరీంనగర్ టీజీఎన్పీడీసీఎల్ జట్టు రెండో స్థానాన్ని, నల్గొండ ట్రాన్స్కో జట్టు మూడో స్థానాన్ని దక్కించుకున్నాయి. కరీంనగర్ చెస్ జట్టు సభ్యులుగా ఎం. నాగరాజు, ఎం. ఇంద్రకిరణ్, సిహెచ్. శ్రీకాంత్, ఎస్. రాజకుమార్, ఓ. రాజు ఉన్నారు.టోర్నమెంట్ ముగిసిన అనంతరం TGTRANSCO డైరెక్టర్ (GRID & Management) జి. సంపత్ కుమార్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ TGNPDCL స్పోర్ట్స్ కౌన్సిల్, అలాగే విజేత జట్లు సంతోషం వ్యక్తం చేశారు.

# స్లేట్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లోని స్లేట్ హైస్కూల్లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దల అమావాస్యతో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు మహిళలు, చిన్న పిల్లలు ఒక చోట బతుకమ్మలు పెట్టి వాటి చుట్టు వాలయాకరంగా పాటలు పాడుకుంటూ తిరిగి నిమజ్జనం చేస్తారు.చివరి రోజు సద్దుల బతుకమ్మగా ఆడుతారు.అయితే ఆదివారం నుండి స్కూల్లకు పండుగ సెలవులు ఉండడంతో శనివారం స్లేట్ హైస్కూల్లో యాజమాన్యం, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి పెద్దగా తయారు చేసిన బతుకమ్మను పేర్చి ముందస్తు సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయురాళ్లు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. డీజే పాటల నడుమ కోలాటలు ఆడుతూ సంబరంగా జరుపుకున్నారు.తదనంతరం బతుకమ్మను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి, ఇన్చార్జి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న హుండీ లెక్కింపు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఈనెల 23 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు లెక్కించుటకు దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్ణయించడం జరిగిందని ఆలయ ఈవో మారుతి రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.హుండీ లెక్కింపులో ఆసక్తి గల భక్తులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనగలరని వారు కోరారు.

# కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వము ముఖ్యమైనది

## - హైకోర్టు న్యాయమూర్తి జె. శ్రీనివాసరావు

**సూర్య కరీంనగర్**



స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యవర్తిత్వం యొక్క భావన, పద్ధతులపై ఎంపానెల్డ్ న్యాయవాదులకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు గవర్నర్ల బోర్డు, మధ్యవర్తిత్వం, మధ్యవర్తిత్వ కేంద్రం హైదరాబాద్ సభ్యులు జే. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ సమయంలో కేసులు పరిష్కరించవచ్చునని, న్యాయస్థానాలపై భారం తగ్గుతుందని కక్షిదారులకు డబ్బు మిగులుతుందని తెలియజేశారు, ఒకవేళ మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కారం అయితే కక్షిదారులు న్యాయస్థానాలు, న్యాయవాదులు కూడా సంతోషపడాల్సిన సందర్భమని అలాగే కక్షిదారులకి మధ్యవర్తిత్వంపై నమ్మకం పెరుగుతుందని తెలియజేశారు, ఈ సందర్భంగా న్యాయమూర్తులు కక్షిదారులకు మధ్యవర్తిత్వం గురించి తెలియజేసి తమ యొక్క సమస్యను పరిష్కరించుకొనుటకు మధ్యవర్తిత్వాన్ని ఒక అవకాశంగా ఉపయోగించుకోవాలని మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాలని తెలియజేశారు.ఒకవేళ మధ్యవర్తిత్వం ద్వారా తమ కేసు పరిష్కారము కాకపోయి నప్పుడు తిరిగి చట్ట ప్రకారము న్యాయస్థానము ఆ కేసును పరిష్క రించుకొని పరిష్కరిస్తుందని తెలి యజేశారు. శిక్షణ పొందిన న్యాయ వాదులు మధ్యవర్తిత్వము ద్వారా కేసును విజయవంతంగా పరిష్కరించాలని కోరా రు. ఇట్టి సందర్భంగా శిక్షణ పొందిన న్యాయవా దులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు, ఇట్టి కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధి కార సంస్థ మెంబర్ సెక్రెటరీ సిహెచ్ పంచాక్షరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే శివకుమార్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేశ్, జిల్లా న్యాయమూర్తులు జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలకు జిల్లా సిపిఐ ప్రతినిధులు

**సూర్య కరీంనగర్**



ఈ నెల 21 నుండి 25 వరకు చండీఘర్ (పంజాబ్) లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ జాతీయ మహాసభలకు కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి తో పాటు జిల్లాకు చెందిన ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి నేడు బయలుదేరి వెళ్ళడం జరిగిందని పంజాల శ్రీనివాస్ తెలిపారు.

## ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సతీష్ నియామకం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలో హ్యూమన్ రైట్స్ లో గత ఐదు సంవత్సరాలు నుండి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న మొగిలి సతీష్ ఎన్నో సమస్యల పై పోరాటం చేశారు. అదేవిధంగా స్వచ్ఛందంగా ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. కరోనా సమయంలో అన్నదానం కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు వచ్చే బంధువులకు పండ్ల పంపిణీ పులిహోర ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొన్ని వృద్ధాశ్రమాలలో కూడా స్వచ్ఛందంగా పేదవాళ్లకు దుప్పట్లు, సంబంధించిన పరికరాల వస్తువులు ఇవ్వడం జరిగింది. దీనిపై సంస్థ గుర్తించి రాష్ట్రంలో ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ లో పనిచేసిన కరీంనగర్ జిల్లా వాసి జిల్లా అధ్యక్షులు మొగిలి సతీష్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా తీసుకోవడం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్ నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దీనిపై సతీష్ మాట్లాడుతూ నాకు సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నియమ నిబంధనాలను పాటించి పని చేస్తాను అని తెలిపారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్లో మేము సైతం యువసేన ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులతో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించబడ్డాయి. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం, పండగలలోని విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పిల్లల కోసం బతుకమ్మ పాటల పోటీలు, బతుకమ్మ క్విజ్ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. కుమ్మరివాడ, హౌసింగ్ బోర్డ్, కారానాగడ్డ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు జరగ్గా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు, ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎకో బ్రిక్స్ అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ABVP-SFD ఆధ్వర్యంలో ఎకో బ్రిక్స్ తయారీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా SFD రాష్ట్ర ప్రముఖ్ స్వామి పోతారాజు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ఎకో బ్రిక్స్గా మార్చినప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, మైక్రో ప్లాస్టిక్ సమస్యను నియంత్రించగలమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి ప్రణీత్, నగర కార్యదర్శి యోగేష్, నందు, రాంనగర్ జోనల్ ఇంచార్జి అభినయ్, కాలేజీ ప్రెసిడెంట్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకై కార్డెన్ సెర్చ్

**- హుజురాబాద్ ఏసిపి మాధవి**

**సూర్య, వీణవంక**



రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతిభద్రతలను పరిరక్షించుటకై ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఏసిపి మాధవి తెలిపారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఉదయం 5 గంటలకు కార్డన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాంను వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఏసిపి మాధవి నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో భాగంగా 22 ట్రాక్టర్లు, 18 ద్విచక్ర వాహనాలను సరియగు డాక్యుమెంట్స్ లేనందున వాటి వినియోగదారులకు జరిమానా విధించారు. అలాగే 3 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా వినియోగించడంపై తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత ఆధునిక కాలంలో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సైబర్ సమస్య తలెత్తినట్లయితే 1930కు కాల్ చేయాలని ఏసిపి మాధవి ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, ఇల్లంతకుంట ఎస్ఐ క్రాంతి కుమార్, సైదాపూర్ ఎస్ఐ తిరుపతి, జమ్మికుంట



ఎస్ఐ సతీష్, హుజురాబాద్ ఎస్ఐ రాధాకృష్ణ, తెలంగాణ స్పెషల్ పోలీసు నుండి 20 మంది సిబ్బంది, పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సన్నాహాలు

**సూర్య కొడిమ్యాల**



కీర్తి శేషులు మేన్నేని ప్రేమలత - మురళీధర్ రావు స్మారక కొడిమ్యాల ప్రీమియర్ లీగ్ 21-09-2025 నుండి 1-10-2025 వరకు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ గ్రౌండ్ కొడిమ్యాలలో నిర్వహిస్తామని తెలియజేశారు.దీనిలో భాగంగా శనివారం ట్రోఫీస్ ఓపెనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులుగా కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజ నర్సింగరావు పాల్గొన్నారు. ట్రోఫీస్ ఓపెనింగ్ ప్రోగ్రాంలో పది జట్ల ఓనర్స్, పది జట్ల క్రీడాకారులు, ఆర్గనైజర్లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ సి.బి.యస్.సి. పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం,బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు మరియు ఉపాధ్యాయినులు, కోలటాలతో, నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద రావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల డైరెక్టర్లు అనూకర్ రావు,ప్రసూన,రశ్మిత,వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాద్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆచార్యులతో కలిసి బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం జరిగింది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాలు గురించి విద్యార్థులకు సముద్రాల రాజమౌళి తెలియజేశారు.ఇందుకుగాను ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాళ్ రావు, అప్పిడి వకలాదేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

**- ఉత్సహంగా నృత్యం చేసిన విద్యార్థులు**

**సూర్య గంగాధర**



గంగాధర మండలలోని పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిపారు. మండలంలోని వివేకానంద, మధురనగర్లోని సురభి కాన్వెంట్, విన్నర్ ఏడ్జి, లక్ష్మి దేవిపల్లి లోని నరేంద్ర విద్యాలయం, గర్శకుర్తి లోని సరస్వతి విద్యాలయం, గట్టు భూత్కూర్ లోని సాయి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థినిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడారు. ఉపాధ్యానీలు విద్యార్థులతోపాటు ఆటలు విద్యార్థులకు ఉత్సహం నింపారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టత ను విద్యార్థినిలకు వివరించారు.సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతకమ్మా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యాలు పి.లక్ష్మారెడ్డి, అనంత రెడ్డి, సిచ్.వీరేశం, వీరనర్సయ్య, టి.మల్లయ్య, జి.రాజేశం, జి.గోపాల్ రెడ్డి, రాజశేఖర్, జి.నర్సయ్య విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబురాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ పండుగ సంబురాలను స్థానిక విద్యానగర్ లోని, వోవేల్స్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు రంగురంగుల బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆట, పాటలతో అలరించారు. ఈ క్రార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ జె.తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ జె. మమత, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండగను పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు విద్యార్థినిల, మహిళా ఉపాధ్యాయినీలు భక్తిశ్రద్ధలతో ఆనంద ఉత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని బాలికల పాఠశాల, ప్రభుత్వం ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, కాకతీయ కళాశాల, శాతవాహన హైస్కూల్, న్యూ కాకతీయ హైస్కూల్, మాంటిస్సోరి, శస్త్ర, ఆదర్శ, వివేకవర్ధిని, విజ్ఞాన్, కేరళ, టెట్రా హైడ్రాన్, కృష్ణవేణి, శ్రీ కాకతీయలతో పాటు మండలం



లోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు, ఉపాధ్యాయులు తెలంగాణ సాంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాటలు పాడుతూ ఆడుతున్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పిబి. కిరణ్ కుమార్, జడ్జి పద్మ సాయిశ్రీ లు హాజరై బతుకమ్మ పండుగ విశేషాలతో పాటు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఇందిరా దేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయ రావు, హెచ్ఎం తిరుమల, కరస్పాండెంట్లు వి. వెంకటేశ్వర్లు, బి. రాజ్ కుమార్, షాజు థామస్, కోటేశ్వర్ యాదవ్, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రసాద్, విన్సెంట్ జార్జి, కిరణ్ కుమార్, వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి

**- సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సుంకరి సంపత్**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు సుంకరి సంపత్, మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల క్యాంపన్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ పి.హెచ్.సి లో పర్మినెంట్ మెడికల్ ఆఫీసర్, ప్రధానమైన ఫార్మసిస్ట్, హెడ్ నర్సు, నాలుగు పర్మినెంట్ ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని అలాగే ఆఫీస్ సబార్ నేస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ఇంత మంది సిబ్బంది లేకుండా ఇబ్బంది పడుతుంటే ఏ విధంగా గ్రామీణ మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్యం అందించ గలుగుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలు వైద్యం అందించ డంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పడానికి ఇంతకంటే ఇంకేం నిదర్శనం కావాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పార్లమెంట్ పోస్టులతో అన్ని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రజలకు అన్ని రకాల వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ సిబ్బంది పోస్టులను భర్తీ చేయకుంటే ఈ ప్రాంత ప్రజానీకాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంపుల సంపత్, ఎలుకపెల్లి సది, గుంపుల కుమారస్వామి, కల్వల సాల్మన్, తరిగొప్పుల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పీహెచ్‌సీలో నార్మల్ డెలివరీ

## - క్షేమంగా తల్లీ బిడ్డ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఒక గర్భిణీ కి వైద్యులు నార్మల్ డెలివరీ చేశారు. చొప్పదండి పట్టణానికి చెందిన జక్కుల గౌతమి డెలివరీ కోసం పి హెచ్ సి లో అడ్మిట్ అయ్యారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన బృందం గౌతమి కి డెలివరీ చేయగా బాబు జన్మించాడు.బాబు 2.75 కేజీల బరువుతో ఆరోగ్యంగా ఉండగా తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు డాక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతీ మంగళవారం జరిగే ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 13 సంవత్సరాలు దాటిన ప్రతీ మహిళా వైద్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు.మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే బిపి, షుగర్ మందులు వాడే వారు పిహెచ్‌సి చొప్పదండి లో బిపి, షుగర్ మాత్రలు తీసుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోమెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన,సి హెచ్ ఓ వెంకటస్వామి,సూపర్వైజర్ - శ్రీదేవి, జకీర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రీ లో ఘనంగా పూల పండుగ సంబరాలు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పూల పండుగ వేడుకలను పట్టణంలోని గాయత్రీ విద్యా నికేతన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టు బతుకు పాటలు పాడుతూ పాఠశాలలో విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు చప్పట్లతో దరువు వేశారు. బతుకమ్మ ఆటపాటలతో పాఠశాల ఆవరణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని వివరించారు. విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతి సాంప్రదాయాలు గురించి తెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ ఉద్దేశంతోనే పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఉత్సవం ద్వారా పిల్లలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకుని, దానిని గౌరవించడం నేర్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో స్పృహ కలిగించేలా పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేసిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## అడ్రియాల మేనేజర్ గా పెంచలయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అడ్రియాల గని మేనేజర్ గా హస్తి పెంచలయ్య ను నియమిస్తూ యాజమాన్యం బదిలీ చేసింది. ఇక్కడ మేనేజర్ గా పనిచేసిన సునీల్ ను భూపాలపల్లి కి బదిలీ చేశారు. ఇదే గనిలో పనిచేస్తున్న అడిషనల్ మేనేజర్ పెంచలయ్య కు మేనేజర్ గా పదోన్నతి కల్పించారు. మేనేజర్ హస్తి పెంచలయ్య ను జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొడెం జనార్దన్ లు అభినందించారు.

## లైజన్ ఆఫీసర్‌ను పరామర్శించిన టిబిజికెఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 %d% ఏపీఏ డివిజన్ బీసీ %d% ఓబిసి లైజన్ ఆఫీసర్, ఐఇడి డిజిఎం కే.చంద్రశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, ఓసీపీ-1 ఫిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్, డివిజన్ నాయకులు సైన్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో ఎన్టీపీసీ యాజమాన్యం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు కి ఈడి చందన్ కుమార్ సమంత, హెచ్ఓడి బి.సిబీదార్, సీనియర్ ఆఫీసర్ వేముగంటి యుగేందర్ రావు లు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. గ్రామస్తులకు బీపీ,షుగర్, హిమోగ్లోబిన్, ఈసిజి, కంటి పరీక్షలు చేసి ఉచిత మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం రవీందర్, డాక్టర్ లు ఐజర్ లహరి, అర్చన జంవాల్, పూజ చౌదరి, సౌమ్య జోషి, జ్వాల, భానుప్రసాద్, దిలీప్ లు పాల్గొన్నారు.

## మోత్కురావుపేట గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**సూర్య మేడిపల్లి/ భీమారం**



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో భాగంగా 15 రోజులపాటు బిజెపి పార్టీ నేతలు సేవాపక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా శనివారం రోజు భీమారం మండలం లోని మోత్కరావుపేట గ్రామంలో మండల బిజెపి పార్టీ ప్రెసిడెంట్ నాగం శివకుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు వాడవాడనా చెత్తనువుడ్చి శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాములు, కార్యదర్శి బోయినపల్లి ప్రవీణ్ రావు, నాయకులు అన్నాడు జలపతి రెడ్డి, గంగారెడ్డి, గోపు సాయి రెడ్డి, బూరగంట్ల సంతోష్, వనపర్తి దశరథం, లింగం గౌడ్, జంగా మధుకర్, శేఖర్, వంశీ, పెద్ది మధు, గంగాధర్, నగేష్, రాపర్తి రమేష్, సత్యపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ పాస్ ద్వారానే అమ్మకాలు నిర్వహించాలి

**- రైతులు న్యూరో కోసం ఆందోళన చెందవద్దు జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

**సూర్య కోరుట్ల రూరల్**



జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహ కార సంగం ను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ స్టాక్ బోర్డు ఈ పాస్ మిషన్ పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు చేయాలని తెలిపారు. యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు .అతని వెంట వ్యవసాయ అధికారి నాగమణి వ్యవసాయ విస్తరణ అధికారి. రాఘవేంద్ర సీఈఓ మహేందర్, రైతులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ,దసరా ఉత్సవాలు

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ,దసరా ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా పాఠశాలలో ఆరడుగుల ఎత్తులో రకరకాల పూలు ఆకులతో బతుకమ్మను తయారు చేయడం జరిగింది. పాఠశాల ఆవరణలో బతుకమ్మను పెట్టి విద్యార్థులు బతుకమ్మ ఆడారు అనంతరం పట్టణంలోని రహదారి గుండా ర్యాలీ చేసి పలు కూడలు లలో విద్యార్థులు నృత్యాలు చేస్తూ కోలలు వేస్తూ చూపర్లను అలరించారు.మరల తిరిగి పాఠశాలకు చేరుకొని విద్యార్థుల సమక్షంలో పాఠశాల డైరెక్టర్ మహిషాసుర సంహారం చేయడం జరిగింది.విద్యార్థులు మన తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ గొప్పతనం గురించి,దసరా పండుగ ప్రాముఖ్యత గురించి వివిధ భాషలలో ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు, ప్రిన్సిపాల్ జె వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామం సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజు ముందస్తు బతుకమ్మ పండగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పండుగలో భాగంగా వివిధ రకాలైన మీరు ఐక పువ్వులతో బతుకమ్మలను అలంకరించి నూతన వస్త్రాలు ధరించి బతకమ్మ పండుగ సంబరాలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యదలా పురం దయాకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పండుగగా అభివర్ణించారు. ప్రకృతిలో దొరికే తీరక పువ్వులను పేర్చి అందులో అమ్మవారిని ప్రతిష్ఠించి జరుపుకునే గొప్ప పండుగని ఈ గొప్ప పండుగ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించి ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎదులాపురం పద్మశ్రీ, ఉపాధ్యాయులు మేడిపల్లి దివ్య, పాకల సోనీ, కుంట రమ్య, వేల్పుల లావణ్య, తోపారపు మమత, తోపారపురోజా, మంద సునీత, బెజ్జారపు రమ్య, రింకీ నాయక్, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# ముందస్తు బతుకమ్మ సంబరాలు

**- శ్రీవాణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు**

**- తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ - పాఠశాల హెచ్ఎం రవీందర్**

**సూర్య కోనరావుపేట**



ముస్తాబాద్ మండల పరిధిలో శ్రీవాణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు పాఠశాల హెచ్ఎం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చి అనుసరిస్తున్న సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలబడుతుందని తీరక పువ్వులతో బతుకమ్మ సజ్జలతో ఎంతో కన్నుల పండుగగా జరుపుకుంటున్న బతుకమ్మ సంబరాలను మంగళవారం నాడు ములకలపల్లి మండల పరిధిలోని మోగరాలగుప్ప పాఠశాలలో ముందస్తు వేడుకలు నిర్వహించినట్టు ఆ పాఠశాల హెచ్ఎం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తీరొక్క పువ్వులను తీసుకువచ్చి చూడ చక్కని అందంగా పేర్చి బతుకమ్మను స్మరిస్తూ చిన్నారులు చేసిన పాటలు నృత్య రూపకాలు పలువురిని ఆకట్టుకున్నాయి.విద్యార్థులు విచిత్ర వేషధారణతో హాజరై బతుకమ్మ సంబరాలు విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.పేదల బతుకులు మార్చే ప్రశ్నించే తత్వంగా ఎదిగిన బతుకమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం పండుగ వాతావరణం పాఠశాలలో కల్పించడం బతుకమ్మ సంబరానికి వన్నెతెచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిని,కవిత,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థులు,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



## ప్రజాసేవే ధ్యేయం తప్ప ,పదవి వ్యామోహం కాదు

**- అభివృద్ధి ని చూసి ఓర్వలేకే విమర్శలు**

**- కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్**

**సూర్య కోనరావుపేట**

ప్రజాసేవే తప్ప, పదవి వ్యామో హం కాదని, నాయకుని తీరుతో విసిగి, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలకు ఆకర్షితుడై పార్టీ మారానని కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు.శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూపేద ప్రజల సంక్షేమం కోసమే బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరాను. గత 20 సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేశానని తెలిపారు.బీఆర్ఎస్ ఇంచార్జి లోపభూయిష్టమైన తీరు వల్లే బాధతో పార్టీ మారానని పేర్కొన్నారు.గత పదేళ్లలో జరగని అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో సాధ్యమవుతోంది. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ముందుకు సాగుతానని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ... మా ఎమ్మెల్యే పై బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరైన పద్ధతి కాదు అన్నారు. గత పదేళ్ళుగా లేని అభివృద్ధి రెండేళ్లలో చేస్తున్నారని అన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ...అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు మా నాయకుడిపై విమర్శలు చేయడం సరైంది కాదని,మీరు వలస నాయకుడిగా ఉన్నందున మా మండల ప్రజల సమస్యలు మీకు తెలియవు. మా నాయకుడిపై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి, మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న,ప్రభాకర్ రెడ్డి, మాందాల లింబయ్య, అజీమ్ పాషా, నాయకులు వీరవేని తిరుపతి యాదవ్,నాలుక సత్యం,పెంతల శ్రీనివాస్,ఇప్ప రాములు,బొర్ర రవీందర్,కార్తిక్ గౌడ్,వినయ్ గౌడ్,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల కోసం రేవంత్ అన్న కా సహారా

**- ఇందిరమ్మ మహిళా యోజన**

**- తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా**

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సంచార ముస్లింల కోసం మొదటిసారిగా రెండు పథకాలు ప్రవేశపెట్టడం హర్షణీయమని అన్నారు. “మిస్కినోకెలియే” (స్వయం ఉపాధి కోసం) పథకం యువత బిక్షాటన వృత్తి నుంచి బయటపడే అవకాశం ఇస్తుందని, “ఇందిరమ్మ మహిళా యోజన” వితంతువులు, ఒంటరి మహిళలకు స్వయం ఉపాధి మార్గాలను కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన సంచార ముస్లిం తెగల వారు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.



## కేంబ్రిడ్జ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య - మానకొండూర్**

మానకొండూరు మండ`ల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో బతుకమ్మ ముందస్తు సంబరాలను శనివారం ఘనంగా జరుపుకు న్నారు. పాఠశాల విద్యార్థినిలు తీరక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. విద్యార్థులు సాంస్కృతిక సాంప్రదాయాలు ఉట్టిపడేలా లంగా, వోని, చీరలు ధరించి వచ్చారు. తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలు చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. పాఠశాల కరస్పాండెంట్ దుంపేటి అంజలి తో సహ మహిళ అధ్యాపకులు సిబ్బంది జతకట్టడంతో మరింత జోష్ తో విద్యార్థులు స్టెప్పులు వేసి నృత్యాలు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ దుంపేటి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేందుకు ముందస్తుగా పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. పూలనే దేవతగా కొలిచే అపురూపమైన పండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకొని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో అభిమాన, ఆప్యాయతల మధ్య సంతోషంగా గడపాలని వారు ఆకాంక్షించారు

## కళాసాంజ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య - మానకొండూర్**

మండలంలోని పోచంపల్లి గ్రామంలోని కళాసాంజ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాల వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో వివిద రకాల పూలతో బతుకమ్మను పేర్చారు. పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బతుకమ్మ ఆటా పాటల తో ఆడిపాడారు. కోశాటం పాటలతో విద్యార్థులు, తల్లిదండ్రులు నృత్యాలు చేశారు.అనంతరం బతుకమ్మ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పాదర్ సిల్వదాస్, కరస్పాండెంట్ కిరణ్ ఫాదర్, ఇంచార్జ్ రాకేష్,విశ్వ జ్యోతి,ఉపాద్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బిల్లులు వెంటనే చెల్లించాలి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సంక్షేమ వసతి గృహాలకు కూరగాయలతో పాటు నాన్ వెజ్ సరఫరా చేసే వారికి ఐదు నెలలుగా బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్సీ ఎస్టి అట్రాసిటీ పెద్దపల్లి జిల్లా మాజీ కమిటీ సభ్యులు కొంకటి లింగమూర్తి అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహాలకు కాంట్రాక్టర్లు వస్తువులు సరఫరా చేసేందుకు అప్పులు తీసుకువచ్చి నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. పలుమార్లు ప్రభుత్వ పెద్దలకు తమ సమస్య పట్ల విన్నవించిన పరిష్కార మార్గం మాత్రం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ పూట కాంట్రాక్టర్ కుటుంబ సభ్యులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో సరుకుల సరఫరాను నిలిపివేస్తామని హెచ్చరించారు.

## నేడు పెద్దలింగాపూర్ లో జ్యోతిరావు పూలే,సావిత్రీ బాయి పూలే ల విగ్రహా ఆవిష్కరణకు తరలిరావాలి.

**సూర్య.ఇల్లంతకుంట.**

నేడు (ఆదివారం)మండలంలోని పెద్ద లింగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసి నిర్మించిన మహాత్మరావు జ్యోతి బాపులే, సావిత్రీ భాయి పూలే, పండుగ సాయన్న ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించ తపెట్టినట్లు గ్రామ మాజీ సర్పంచ్ గోడిశేల జితేందర్ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. విగ్రహా ఆవిష్కరణకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ముదిరాజ్ సీనియర్ నాయకులు అంబర్ పేట శంకర్ ల చేతుల మీదుగా చేయనున్నట్లు తెలిపారు.జిల్లా మండల, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,అన్ని కుల సంఘాల అధ్యక్షులుకార్యదర్శులు విధిగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోషణ మాసం.. ఆరోగ్య రక్షణే లక్ష్యం..

**- పోషణ మాసంలో పాల్గొన్న ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి**

**సూర్య గంభీరావుపేట**



అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఐసిడిఎస్, సిడిపిఓ ఉమారాణి ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ 4 లో పోషణ మాస కార్యక్ర మం ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లు లకు పోషకాహారం పై అవగాహన కల్పించారు.అంగన్వాడీ టీచర్లతో నిర్వహించిన సమావేశంలో సిడిపిఓ మాట్లాడారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల పరిధిలో పోషణ మాసం కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. పిల్లలకు జంక్ ఫుడ్, నూనె ఉప్పు చక్కెర వాడకాన్ని తగ్గించాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం,తల్లులు పిల్లలు పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి శ్రావణి రాధమ్మ శోభ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## క్వాంటం కంప్యూటింగ్‌తో ఉజ్వల భవిష్యత్తు

**సూర్య, హుజురాబాద్ రూరల్:**



క్వాంటం కంప్యూటర్ లతో సమస్యల సాధన మరింత సులభము అవుతుందని బెంగళూరుకు చెందిన పిఈఎస్ యూనివర్సిటి ప్రొఫెసర్ డాక్టర్ కే. రాఘవేంద్ర రావు అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ కళాశాలలో ఇంట్రడక్షన్ టు క్వాంటం కంప్యూటింగ్ ఒక రోజు వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్వాంటం కంప్యూటింగ్ లో ప్రపంచ వ్యాప్తంగా పలు పరిశోధనలు జరుగుతున్నాయని, భారత దేశంలో కూడా క్వాంటం కంప్యూటింగ్ పరిశోధన జరుగుతున్నాయని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఇంజనీరింగ్ లో క్వాంటం కంప్యూటర్ అనే విషయాలను బోధిస్తున్నామని, ఇందుకు సంబంధించిన విషయాలను నేర్చుకునేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతిఒక్కరు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. క్రీడల ద్వారా పని ఒత్తిడిని తగ్గించుకుని మానసికంగా దృడంగా ఉండాలన్నారు. ఆటల్లో గెలుపోటములు



సహజమని ఓడినవారు అనుభవంగా మలుచు కొని విజయం సాధించే దిశగా పట్టుదలతో కృషిచేయాలన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొనాలని కోరారు. క్రీడల పోటీలలో క్రికెట్ 8 జట్లు వాలీబాల్ బాలురు 9 జట్లు బాలికలు 3 జట్లు పాల్గొనగా బ్యాడ్మింటన్ లో 32 మంది పాల్గొన్నారు. దీంతోపాటు మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా లెమన్ స్పూన్ మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ , డిఆర్డిఓ రఘువరన్ , జిల్లా అధ్యక్షులు పడాల విశ్వాసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన నలిమేటి స్పందన

### - గర్జనపల్లిలో మెరిసిన విద్య కుసుమం

### - మొదటి నుండి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన స్పందన

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామనికి చెందిన నలిమేటి నాగరాజు-సుజాత దంపతుల పెద్ద కూతురు నలిమేటి స్పందన ఆర్విఎం మెడికల్ కాలేజ్ లో సిద్దిపేటలో సీటు సాధించింది చిన్నప్పటి నుండి కష్టపడి చదివింది గర్జనపల్లిలో ప్రభుత్వ పాఠశాల 5 తరగతి వరకు వీర్నపల్లి మోడల్ స్కూల్లో 6-10వ తరగతులు వరకు చదివింది ఇంటర్మీడియట్ నేరళ్ల గురుకులలో చదివింది రెండు సంవత్సరాలు కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా తమ కోడలు సీటు సాధించిన సందర్భంగా వీర్నపల్లి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్,మోడల్ స్కూల్ పిటి మల్లారపు ప్రతాప్ కుమార్, వీర్నపల్లి మండల ప్రజలు గర్జనపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ట్రక్ డ్రైవర్ ఆకస్మిక మృతి

**సూర్య, శంకరపట్నం**



ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌కు చెందిన 57 ఏళ్ల ట్రక్ డ్రైవర్ కుల్దీప్ సింగ్ శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో భద్రాచలం నుంచి హరిద్వార్ వెళ్తూ శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామ సమీపంలో మూత్ర విసర్జన కోసం ట్రక్ నుంచి దిగి రోడ్డు దాటుతుండగా నేషనల్ హైవే 563 పై పడి మృతి చెందాడు. మృతుడి కుమారుడు గురు గోవింద్ సింగ్ హుజురాబాద్‌లోని ప్రభుత్వ మార్చురీకి చేరుకొని ఫిర్యాదు చేశాడు. కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## 'ఖని' కృష్ణవేణి విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని కృష్ణవేణి విద్యాసంస్థల్లో శనివారం విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకొని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు గౌరమ్మ (బతుకమ్మ) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు పాఠశాల ప్రాంగణంలో అన్ని రకాల పూలతో అలంకరించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ఇతిహాసం రామాయణంలో రాక్షసుడైన రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారని తెలిపారు. దసరా అంటే చెడుపై మంచి సాధించిన విజయం అని తెలియజేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, పోషకులు, విద్యార్థినులు ఎంతో ఉత్సాహంతో ఉల్లాసంగా గుంపులు గుంపులుగా ఏర్పడి బతుకమ్మ ఆటపాటలతో కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.






## ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం..

**సూర్య బోయినపల్లి..**

ప్రాథమిక పాఠశాల బోయినిపల్లి యందు డిప్యూటేషన్ పై ఎస్ జి టి గా పనిచేసి Lflhm గా పదోన్నతి పొంది ప్రాథమిక పాఠశాల మానాల నుండి ఇటీవల పదవీ విరమణ చేసిన నాయిని శోభారాణి,తిరుపతి రావు లను ప్రాథమిక పాఠశాల బోయినిపల్లి పాఠశాల యందు విద్యార్థులు, తల్లిత ండ్రులు ఉపాధ్యాయులు అందరూ సన్మానించారు. పదవి విరమణ పొందిన శోభారాణి విద్యార్థులు అందరికి నోటేబుక్స్,పెన్స్ అందిచారు.ఇట్టి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో బూరుగుపల్లి ప్రధానోపాధ్యాయులు గదాసు సత్యనారాయణ,బోయినిపల్లి ప్రధానోపాధ్యాయులు నాంపల్లి కనకయ్య, ఉపాధ్యాయులు మహేశ్వరి, దీప్తి తల్లితండ్రులు పాల్గొన్నారు.

మా ఊరి బడికి ఉపాధ్యాయులు పంపండి.

## కందికట్కూరు లో విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై ధర్నా నిరసన

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం కందికట్కూరు ప్రాథమిక పాఠశాల కు ఉపాధ్యాయులు లేరు పేద విద్యార్థులు చదువు ఎవరూ చెప్పేది, ఉపాధ్యాయులను వెంటనే పంపండి అని డిమాండ్ చేస్తూ కందికట్కూరు విద్యార్థుల తల్లీ దండ్రులు గ్రామంలోని ప్రధాన రహదారిపై బైటాయించి ధర్నాను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన, స్పందించిన పాపానపోలేదన్నారు. ప్రాథమిక పాఠశాలలో నిరుపేదల కుటుంబాలకి చెందిన విద్యార్థులున్నారని, ఉపాధ్యాయులు లేకపోతే చదువు ఎవరూ చెబుతారని ఆవేదన వ్యక్తం చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ద్రుష్టి సారించి మా ఊరు బడికి ఉపాధ్యాయు లను కేటాయించేలా చూడాలని కోరారు.మా ఊరికి చెందిన విద్యార్థులు చాలా మంది వున్నట్లు,ఇతర గ్రామాలకు వెళ్ళి చదువుకునేందుకు ఇబ్బందులకు గురయ్యేపరిస్థితి వుండే ప్రమాదం వుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి దసరా సెలవులు ముగిసే లోపే ఉపాధ్యాయులను మా ఊరికి పంపాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకోని ధర్నా ను విరమించాలని చెప్పిన వినకుండా తల్లీ దండ్రులుబీష్మించుకుని కూర్చున్నారు.సంబంధిత అధికారులతో మాట్లాడించారు.ధర్నా ను విరామింపజేశారు.వాహన దారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు వున్నారు.



## ఎస్ఆర్ఎస్పి కెనాల్లో మృత దేహం లభ్యం

### - జగిత్యాల వాసి అమరేందర్ గా గుర్తింపు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ శివారులో చిట్యాలపల్లె వెల్లే దారిలో ఎస్ఆర్ఎస్పి కెనాల్లో శనివారం గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి చొప్పదండి పోలీస్ కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు మృతదేహాన్ని వెలికి తీసి జేబులో ఉన్న పర్సు, ఫోన్ ఆధారంగా ఎంక్వైరీ చేయగా జగిత్యాల పట్టణం తులసి నగర్ కు చెందిన ఆవారి అమరేందర్ (55)గా గుర్తించారు. వెంటనే మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో నుండి వెళ్ళిపోయాడని జగిత్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి పోలీస్ లు తెలిపారు.

## ఫ్రీజర్ పనిచేయక కుళ్లిన శవం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఫ్రీజర్ చెడిపోవడం వల్ల అందులో ఉంచిన మృతదేహం కుళ్లి పోయింది. ఇటీవల రోడ్డు ప్రమా దంలో లారీ డ్రైవర్ మృతి చెందగా అతని మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్రీజర్ లో ఉంచారు. కానీ అది పనిచేయక పోవడంతో మృత దేహం కుళ్లిపోయి వాసన వచ్చింది. ఇది గుర్తించి పలువురు ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరిండెంట్ కు తెలియజేశారు. ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలను ప్రభుత్వం వెంటనే బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న అక్రమ కల్ప పట్టివేత

**సూర్య చందుర్తి**



ఎలాంటి అనుమతులు లేకుండా ద్విచక్ర వాహనంపై టేకు దుంగ లను తరలిస్తున్న వ్యక్తి ని పట్టుకొని, సంబంధిత అటవీ శాఖ అధికా రులకు అప్పగించినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్సై జె. రమేష్ గారు తెలిపారు.తెలిపిన ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొల్లు దేవరాజు తన అవసరాల నిమిత్తం డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో చందుర్తి గ్రామ శివారులో గల డ్యామ్ అవతల అటవీ ప్రాంతంలో, ఎలాంటి అనుమతులు లేకుండా రెండు టేకు దుంగల ను నరికి, తన ద్విచక్ర వాహనం నలుపు రంగు ఫ్యాషన్ ప్రో %దీ. చీూ. ్రూ 15 ాుం% 2706 పై తరలిస్తుండగా గా చందుర్తి బస్టాండ్ లో పట్టుకొని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, తదుపరి చర్యల నిమిత్తం టేకు దుంగలతో పాటు ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనాన్ని సంబంధిత అటవీ శాఖ అధికారులకు అప్పగించనైనది అని చందుర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎ ఎస్సై ఉన్నారు.

## ఫోటో ఎక్స్ పో కు తరలి వెళ్లిన ఫోటోగ్రాఫర్లు

**సూర్య, హుజురాబాద్**

హైదరాబాద్‌లో జరిగే ఫోటోగ్రాఫర్ల ఫోటో ఎక్స్ పో కు శనివారం హుజురాబాద్ పట్టణం నుండి ఫోటోగ్రాఫర్లు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలకోక్కుల హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి మధుకర్, రాష్ట్ర సభ్యుడు మాచర్ల రాజు గౌడ్ తో పాటు మిగతా సభ్యులు ఉన్నారు.



## పోచారంలో పశువుల పాక నిర్మాణంను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,నాగిరెడ్డిపేట్**

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోచారం గ్రామాన్ని స్థానిక ఎంపీడీవో లలిత కుమారి శనివారం పరిశీలించారు. అనంతరం పోచారం గ్రామంలో 72,000 నిధులతో చేపడుతున్న పశువుల పాక నిర్మాణం పనులను ఎంపీడీవో లలిత కుమారీ తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని ఆత్మకూరు గ్రామంలో చేపడుతున్న కోకోనట్ ప్లాంటేషన్ పనులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్ చారి,ఏపీవో సాయిలు,కార్యదర్శులు కె.ఆర్ భాస్కర్,స్రవంతి తదితరులు

# విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దసరా,బతుకమ్మ వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దసరా,బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా విద్యార్థినులం దరూ ఎంతో ఉత్సాహంతో బతుకమ్మ పాటలకు వివిధ రకాల స్టెప్పులతో కేరింతలు కొడుతూ చూపరులను అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు.ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయికలతో నిండిపోతుంది.ఈ పండుగలలో ఒకటి 'బతుకమ్మ పండుగ', మరియొకటి దసరా (విజయ దశమి). అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక.అలాగే రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా



తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్సర్, షారూ,రజిత,సంజన, ఇందుజ, మంజుల, శ్రీజ, సౌజన్య,నిహారిక, కవిత , స్రవంతి, సాయిహర్ష,మమత,అనూష పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల ధర్నా

**సూర్య, వీణవంక**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శనివారం నర్సింగాపూర్ గ్రామంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు రూ. 6000, ఇతర చేనేత పెన్షన్ దారులకు రూ. 4000 ఇస్తామని మాట ఇచ్చి ఇప్పటి వరకు 20 నెలలు గడుస్తున్న మాపై ఎలాంటి జాలి చూపించకుండా మాట తప్పారని, ప్రతి పక్షం దీనిపై ప్రభుత్వాన్ని నిలదేయడం లేదని ఆరోపించారు. ఈ సమయంలో మాకు దేవుడిలా మా కష్టాలను తెలుసుకుని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మా కొరకు ఉద్యమం చేపట్టడం జరిగిందని, మేమందరం ఆయనకు వెన్నుదన్నుగా ఉంటామని, ఇక ముందు దానికి మేము సిద్ధంగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మా పెన్షన్లు వారు మాట ఇచ్చిన ప్రకారం పెంచుకుంటే రాబోయే రోజుల్లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎలాంటి ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని, తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ మండల ఇంచార్జి అంతడుపుల సంపత్, సబ్బాని శ్రీనివాస్, గిరవేన సమ్మయ్య, రాచమల రాజు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసారాపు కృష్ణం రాజు, వి.హెచ్.పి.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- బేతిగల్‌లో**

బేతిగల్ గ్రామంలో వి.హెచ్.పి.ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చొప్పరి తిరుపతి ఆధ్వర్యంలో వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, చేయూత పెన్షన్ దారులు, కొత్త పెన్షన్ దారులు గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ వీణవంక మండల కో ఇంచార్జి కోరుకంటి రాజు, వి.హెచ్.పి.ఎస్ కార్యదర్శి చల్లూరి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ వీణవంక మండల అధ్యక్షులు మోరె అరుణ్ మాదిగ, వి.హెచ్.పి.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బేగంపేట గ్రామానికి ఫ్రీజర్ మంజూరు చేయాలని మంత్రి కి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి ఫ్రీజర్ ను మంజూరు చేయాలనీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ వినతిపత్రం అందజేశారు. చనిపోయిన వారి మృతదేహాలను (భౌతికకాయాన్ని) సందర్శన కోసం ఉంచడానికి బేగంపేట గ్రామంలో ఫ్రీజర్ అందుబాటులో లేని విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా ఫ్రీజర్ ను అందజేయనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు దాసరి శివ పేర్కొన్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పాఠశాల ప్రాంగణం పూల వాసనలతో, ఆనందోత్సాహాలతో కళకళలాడింది. విద్యార్థినీలు తమ ఇళ్ల నుండి తెచ్చిన పూలతో చక్కగా బతుకమ్మలను తయారు చేసి వాటి చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయురాలు శాంత, సరోజన, స్వర్ణలత తదితరుల పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు మన తెలుగు సాంప్రదాయాల ప్రతీకలు అని, ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

**- హిమ్మత్‌నగర్‌లో...**

ఎంపి యుపిఎస్ హిమ్మత్ నగర్ వీణవంక మండలానికి చెందిన పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సెలబ్రేషన్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వీణవంక మండల విద్యాధికారిని శోభా రాణి, జెడ్పిహెచ్ఎస్ ఘన్ముకుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి యంగ్ ఉపాధ్యాయులు హిమ్మత్ నగర్ పాఠశాలలో పనిచేస్తున్నారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ప్రధానమైనటువంటి పండుగ అని, తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగ ప్రధాన పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత, క్రాంతి, అంగన్ వాడి టీచర్ లావణ్య, ఆయమ్మ సమ్మక్క, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోషకాహార అవగాహన కార్యక్రమం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్ వాడీ కేంద్రంలో పోషకాహారం పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ... మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందని, ముందస్తుగా బతుకమ్మ వేడుకలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రాజమణి, గాజుల కాంత, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## అంగన్ వాడీ కేంద్రాల్లో అవకతవకలపై కఠిన చర్యలు

**- డిడబ్ల్యూఓ సరస్వతి**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ సిడిపిఓ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిని సరస్వతి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ వైన్స్ పర్మిట్ రూంలో లభించిన అంగన్ వాడీ కేంద్రాల కోడిగుడ్లు లభించిన సంఘటన పట్ల విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బాలింతలకు, గర్భవతులకు, మూడు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం అందించే ఉద్దేశంతో కోడిగుడ్ల తో పాటు ఇతర పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేస్తుందన్నారు. కొంత మంది వ్యక్తుల నిర్లక్ష్యం వల్ల అంగన్ వాడీ కేంద్రాల పిల్లలకు పంపిణీ చేసిన కోడిగుడ్లు పర్మిట్ రూంలో మద్యం సేవించే వారికి ఆహారంగా దొరకడం దురదృష్టకరమైన సంఘటనని అన్నారు. ఈ విషయంపై తనతో పాటు హుజురాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్ తో కలిసి విచారణ జరిపినట్లు ఆమె తెలిపారు. విచారణలో రంగాపూర్ అంగన్ వాడీ కేంద్ర టీచర్ రాజమణి భర్త కోడి గుడ్లను పర్మిట్ రూముకు తీసుకొని వెళ్ళినట్లు తేలిందని అన్నారు. పౌష్టికాహారాన్ని పిల్లలకు కాకుండా మద్యం సేవించే వారికి అందేలా సహకరించిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయకుండా నిర్లక్ష్యం వహించిన సూపర్ వైజర్ శిరీష పై శాఖా పరమైన చర్యలకు సిఫార్సు చేసినట్లు ఆమె తెలిపారు. హుజురాబాద్ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలను అన్నిటిని త్వరలోనే తనిఖీలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిడిపిఓ మరాఠి సుగుణ, ఎక్సైజ్ కానిస్టేబుల్, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగం రావడం లేదని యువతి ఆత్మహత్య

**- రాజుపేటలో విషాదం**

**సూర్య, గంభీరావుపేట**



ఉద్యోగం రావడం లేదని మనస్థాపం చెంది ఓ యువతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం మేరకు...గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన అల్లే రమేష్ పెద్ద కూతురు అల్లే ప్రియాంక(24) మూడు సంవత్సరాల క్రితం బీటెక్ పూర్తి చేసింది. హైదరాబాదులో ఉంటూ ఉద్యోగం కోసం చాలా ప్రయత్నాలు చేసింది. బతుకమ్మ పండుగ కోసం రాజుపేటకు తండ్రి రమ్మనడంతో శుక్రవారం ఇంటికి వచ్చింది. ఎంత ప్రయత్నించినా ఉద్యోగం రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఇంట్లో దులానికి చున్నీ తో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రియాంకను ఆస్పత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు. మృతురాలి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## ప్రగతి హై స్కూల్‌లో ముందస్తు మహా బతుకమ్మ సంబరాలు

**సూర్య, రాయికల్**



రాయికల్ లోని ప్రగతి హై స్కూల్ ప్రాంగణం బతుకమ్మ పండుగ శోభతో అలరారింది. విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో, తలపై బతుకమ్మలతో పాల్గొని వేడుకలను వైభవంగా జరిపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, రామలీలలోని రావణాసురుడు, మహాకాళి రూపాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతిబింబం. పిల్లలకు సంప్రదాయ విలువలు, ఆచారాలను పరిచయం చేయడం మా పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులు చిన్న వయస్సులోనే తమ సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవభావం పెంపొందించుకోవాలి" అని తెలిపారు.విద్యార్థులు పాటలు, నృత్యాలతో వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దగా, "ప్రగతిలో ముందస్తు మహా బతుకమ్మ సంబరాలు" అన్న నినాదంతో పాఠశాల ప్రాంగణం పూలదండెలు, రంగోలిలతో ముస్తాబై ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించింది. అనంతరం కొమురవెల్లి చిరంజీవి మాస్టర్ ఆధ్వర్యంలో దాండియా నృత్యాలతో ఆహ్లాదకర వాతావరణన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, మహిళా పోషకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, భవిత సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంగన్వాడీ, భవిత సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు,పాఠశాలల్లోగల కిచెన్ షెడ్,సౌచాలయాల నిర్మాణాలపై జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడిఓలతో సమీక్ష నిర్వహించారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్,సౌచలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ చేసిన పనులను త్వరగా



ప్రారంభించాలని, పనులు ప్రారంభించిన భవనాలను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తే దారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిథిలావస్థ లో ఉన్న అంగన్వాడీ భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైనా అంగన్వాడీ కేంద్ర భవనాల పనులు ప్రారంభించాలని కోరారు.స్థల సేకరణ విషయంలో సమస్యలుంటే గ్రామ సభల్లో తెలియజేయజేసి పరిష్కరించాలని తెలిపారు. పాఠశాల సౌచ్చలయాల నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.రేపటి నుండి దసరా సెలవులు ఉన్నందున అంగన్వాడీ, భవిత సెంటర్లలో పనులను సెలవులు పూర్తయ్యేలోపు త్వరగా పూర్తి చేయాలి.మండలాల వారిగా అధికారులు పలు సమస్యలను కలెక్టర్ కు తెలుపగా పలు సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిడబ్ల్యూవో నరేష్, డిఈవో కే. రాము,ఎంపిడివోలు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మద్దతు తెలిపిన బొడిగె శోభక్క

## - వెంటనే మంజూరు చేయకపోతే ఆందోళనలు తప్పవు - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క

**సూర్యరామడుగు**

దివ్యాంగులకు 6000లకు పింఛన్లు పెంచి మంజూరు చేయాలనిచొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క శనివారం గోపాలరావుపేట గ్రామ పంచాయతీ ముందు నిరసన తెలిపి దివ్యాంగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బొడిగె శోభక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000రు.లు పింఛన్లు ఇస్తాం అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు కావస్తున్న అమలు చేయకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.వికలాంగులు రోడ్ల మీద ధర్నాలు చేసే పరిస్థితి తీసుకచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అనివారిని ఇబ్బందులకు గురి చేస్తే వాళ్ళ



ఉసురు తగులుతుందని ఆమె హెచ్చరించారు. వికలాంగుల పోరాటానికి అన్ని వేళలా బీజేపీ పార్టీ అండగ ఉంటుందని,ఆమె హామీ ఇచ్చారు వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు 2000 పెంచాలని,అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో అర్హులైన వారితో కలిసి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్,మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బూత్ కమిటీ అధ్యక్షుడు పల్లపు చిరంజీవి, నాయకులు పీచు రామకృష్ణ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# పేద బ్రాహ్మణ కుటుంబాలకు జీవనోపాధి

## - పేద బ్రాహ్మణులకు నిత్యవసర సరుకులు పంపిణీ

## - బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యులు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి గ్రామానికి చెందిన చిగురుమామిడి మండల బ్రాహ్మణ సేవా వాహిని గౌరవ అధ్యక్షులు శేషం నరసింహ చార్యులు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యులు ఎలాంటి జీవనోపాధి లేని పేద బ్రాహ్మణ కుటుంబాలకు అండగా వారి జీవనోపాధికి భరోసనిస్తున్నారు. శనివారం మల్కాజ్గిరి లోని మహేంద్ర హిల్స్ ప్రాంతంలో లక్ష్మీ జయగిరి నరసింహ స్వామి దేవస్థానంలో 200 మంది పేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జపాలు, అలాగే పూజలకు సహాయార్థం క్రింద పేద బ్రాహ్మణులను ఆదుకోవడం జరుగుతుంది, ఒంటరి మహిళలు, ఎలాంటి ఆధారం లేని కుటుంబాలను బ్రాహ్మణ సేవా వాహిని కమిటీ చేరదీసి ఆదుకోవడం జరు



గుతుంది అన్నారు. వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు ఆరోగ్య రీత్యా మెడిసిన్ సరిపడా చేయడం జరుగుతుందని వెల్లడించారు పేద బ్రాహ్మణులందరికీ సహకారం చేయుటకు సేవా వాహిని కమిటీ ఎప్పుడు ముందుంటుందని చెప్పారు ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని వారికి అండగా తోడునీడగా కమిటీ నిలుస్తుందని చెప్పారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద బ్రాహ్మణులు మా సంస్థ కమిటీని సంప్రదిస్తే పేద బ్రాహ్మణుల బతుకులకు బ్రాహ్మణ సేవా వాహిని కమిటీ భరోసాగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు కొండపల్లి రాకేష్, ఆరుట్ల కేశవాచార్యులు, ప్రాధాన్య కార్యదర్శి భాస్కర వజ్జల వెంకటేశ్వర శర్మ, సహాయ కార్యదర్శి భువనగిరి సందీప్ శర్మ, సంయుక్త కార్యదర్శి అన్న బోట్ల రాఘవేంద్ర శర్మ, కాటూరి సందీప్ చార్యులు, కార్య నిర్వహణ కార్యదర్శి శేషం శ్రీకర్, ప్రచార కార్యదర్శి నందూరి పవన్, కోశాధికారి పెరవల్లి ప్రవీణ్ శర్మ, గ్రేటర్ కన్వీనర్ నీలం రాజు, మధుసూదన్, గ్రేటర్ సహాయ కార్యదర్శి లంక రాజశేఖర్ శర్మ, యువ వాహిని ప్రధాన కార్యదర్శి కాటూరి వంశీ చార్యులు, మహిళా వాహిని కమిటీ కన్వీనర్ ప్రభ, కార్యదర్శి సునీత, ఉపాధ్యక్షురాలు నాగేశ్వరి దేవి, సహాయ కార్యదర్శి శైలజ, కార్యనిర్వహణ అధికారి వాంగిపురం సంతోషి, సలహాదారులు కళ్యాణి, గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ నర్సమాంబ, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

### కల్లెడలో ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం కల్లెడలో అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్వో రవి ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ రవి బాబు, డిఆర్వో రవి కుమార్, బీట్ ఆఫీసర్లు రవీందర్ నాయక్, ప్రేమ్, ఉపాధ్యాయుడు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేశారు. పాఠశాలల ఆవరణలో బతుకమ్మలను పేర్చి కోలాటంతో ఆడి పాడారు. విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



### "అక్షర" పాఠశాలలో ముందస్తు "బతుకమ్మ సంబరాలు"

- "వృత్తాకారం"లో బతుకమ్మ ఆడిన "అక్షర చిన్నారులు"
- సంస్కృతి సంప్రదాయాలకు నిలయం బతుకమ్మ వేడుక
- పాఠశాల చైర్మన్ మినుకుల రాధ మునిందర్
- చూపరులను ఆకర్షించిన "అక్షర విద్యార్థినిలు"

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గుండి గోపాలరావుపేట గ్రామంలోని అక్షర పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలు విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆట స్థలంలోబతుకమ్మ వృత్తాకారంలో బతుకమ్మ ఆటను ఆడి చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునిందర్ రాధ మాట్లాడుతూసంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలనుదేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మని పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచి బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునిందర్ రాధ మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



### కరీంనగర్ జట్లు మెరిసిన ప్రదర్శన

- బ్యాడ్మింటన్, చెస్ టోర్నమెంట్లలో రెండో స్థానాలు

**సూర్య కరీంనగర్**

వరంగల్ ఇండోర్ స్టేడియంలో 18 నుండి 20 సెప్టెంబర్ వరకు జరిగిన తెలంగాణ ట్రాన్స్కో, డిస్కం ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్, చెస్ టోర్నమెంట్ ఛాంపియన్షిప్ 2025–26 విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్లలో కరీంనగర్ టీజీఎన్పీడీసీఎల్ జట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానాలను సాధించాయి.బ్యాడ్మింటన్ విభాగంలో మొత్తం 27 జట్లు పాల్గొనగా, వరంగల్ జట్టు మొదటి స్థానాన్ని సాధించగా, కరీంనగర్ టీజీఎన్పీడీసీఎల్ జట్టు రెండో స్థానాన్ని, నిజామాబాద్ టీజీఎన్పీడీసీఎల్ జట్టు మూడో స్థానాన్ని దక్కించుకున్నాయి. కరీంనగర్ బ్యాడ్మింటన్ జట్టులో పి. రామ్మోహన్ రావు, సిహెచ్. సంపత్, జి. శ్రీనివాస్, షేక్ అహ్మద్, బి. శ్రీకాంత్,. రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా చెస్ టోర్నమెంట్లో 15 జట్లు పోటీపడగా, కార్పొరేట్ ఆఫీస్ హైదరాబాద్ జట్టు మొదటి స్థానాన్ని, కరీంనగర్ టీజీఎన్పీడీసీఎల్ జట్టు రెండో స్థానాన్ని, నల్గొండ ట్రాన్స్కో జట్టు మూడో స్థానాన్ని దక్కించుకున్నాయి. కరీంనగర్ చెస్ జట్టు సభ్యులుగా ఎం. నాగరాజు, ఎం. ఇంద్రకిరణ్, సిహెచ్. శ్రీకాంత్, ఎస్. రాజకుమార్, ఓ. రాజు ఉన్నారు.టోర్నమెంట్ ముగిసిన అనంతరం TGTRANSCO డైరెక్టర్ (GRID & Management) జి. సంపత్ కుమార్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ TGNPDCL స్పోర్ట్స్ కౌన్సిల్, అలాగే విజేత జట్టు సంతోషం వ్యక్తం చేశారు.



### స్లేట్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్లోని స్లేట్ హైస్కూల్లో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దల అమావాస్యతో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు మహిళలు, చిన్న పిల్లలు ఒక చోట బతుకమ్మలు పెట్టి వాటి చుట్టు వాలయాకారంగా పాటలు పాడుకుంటూ తిరిగి నిమజ్జనం చేస్తారు.చివరి రోజు సద్దుల బతుకమ్మగా ఆడుతారు.అయితే ఆదివారం నుండి స్కూల్లకు పండుగ సెలవులు ఉండడంతో శనివారం స్లేట్ హైస్కూల్లో యాజమాన్యం, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి పెద్దగా తయారు చేసిన బతుకమ్మను పేర్చి ముందస్తు సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయురాళ్లు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. డీజే పాటల నడుమ కోలాటలు ఆడుతూ సంబరంగా జరుపుకున్నారు.తదనంతరం బతుకమ్మను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి, ఇన్నార్తి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



### ఈనెల 23న హుండీ లెక్కింపు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ఈనెల 23 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు లెక్కించుటకు దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్ణయించడం జరిగిందని ఆలయ ఈవో మారుతి రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.హుండీ లెక్కింపులో ఆసక్తి గల భక్తులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనగలరని వారు కోరారు.

# పేదప్రజల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ధ్యేయం

**- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ - 19కళ్యాణ లక్ష్మి,51 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**





**సూర్య, ఇల్లంతకుంట**

నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజాపాలన ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశమందిరంలో 19 మందికి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులతో పాటు 51 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదలకు ఉద్దేశించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. అలాగే ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థికంగా కొంత చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఆయన వివరించారు. గతంలో మాదిరిగా సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి లేదని, త్వరితగతిన ఆర్థిక సహాయాల మంజూరవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 19 పర్యాయాలు చెక్కులు పంపిణీ చేశామని వివరించారు. 19వ విడుతలో ఇల్లంతకుంట మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు రూ. 15.28 లక్షలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపంలో లబ్ధిదా రులకు అందజేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారుఖ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.శశి కళ,అనంతగిరి పోచమ్మ తల్లీ దేవాలయ చైర్మన్ కోలాపురి అంతగిరి,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య యాదవ్,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు రజనీకాంత్,వీరేశం, రాజేశం, అయ్యన్న గారి సత్యా రెడ్డి, వెంకటరెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, తీగల పుష్పలత, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు జ్యోతి, మామిడి రాజు, నేరెళ్ల విజయగౌడ్, అమర్, యాశ్వాడ తిరుపతి, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యం

**- కొత్తపల్లి నాగంపేటలో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ - బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**



**సూర్య గంభీరావుపేట**

విద్యారంగానికి కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రేడ్డబోయిన గోపి వెల్లడించారు. శనివారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి నాగంపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మోదీ కానుకగా సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన 109 సైకిళ్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20వేల సైకిళ్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సైకిళ్లతో విద్యార్థులకు సమయం ఆదా అవుతుందని, విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, నాగంపేట ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వెంకట్రావు, బాల ఎల్లయ్య బీజేపీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ గౌడ్, మలేష్ యాదవ్ నాయకులు గంట అశోక్ నవీన్ రెడ్డి డాక్టర్ గణేష్ రెడ్డి ఎలేందర్ రాజేందర్ రెడ్డి సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ కృష్ణకాంత్ యాదవ్ రాజిరెడ్డి అనిల్ రెడ్డి నాగరాజ్ గౌడ్ స్వామి శ్రవణ్ యాదవ్ మధు దేవరాజు దేవేందర్ యాదవ్ రాకేష్ సత్యం మహేష్ యాదవ్ బాలరాజు ప్రసాద్ దేవగౌడ్ నర్సింలు రాజు అన్వేష్ ఎల్లం అనిల్ నవీన్ నరేష్ పరశురాములు భాస్కర్ వెంకటేష్ కిషన్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సోమవారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఉన్న నేపథ్యంలో శనివారం అన్ని పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.సిరిసిల్ల పట్టణం పెద్దూరు ఎం పి హెచ్ ఎస్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ,దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. రంగురంగుల, తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలతో తెలంగాణ రాష్ట్ర పండగ అయిన బతుకమ్మ వేడుకలను విద్యార్థినీలు, ఉపాధ్యాయినిలు ఆనందంగా జరుపుకున్నారు. ప్రకృతిని పూజించడం మన సంస్కృతి అని తెలియజెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకి ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ బతుకమ్మ, దసరా శుభాకాకంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలలో ఉపాధ్యాయులు చక్రవర్తుల రమాదేవి, గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమ, జనగాం రాజమల్లు, ఈరబోయిన రవికుమార్,బైరి వాణిశ్రీ, కదర్ల కల్పన, నాగుల వీణ, నందాల శంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

**- నెహ్రూ నగర్ పాఠశాలలో**

నెహ్రూనగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతను,ప్రాధాన్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గణేష్ వివరించారు.విద్యార్థినిల, ఉపాధ్యాయినిలు బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా పాడి, ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్,నందిని, లావణ్య, రజని, ప్రవళిక,చందన,కరుణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తాసిల్దార్‌కు వినతి పత్రం

**- నిరుపేదలైన మాదిగ కులస్తులకు ఇళ్ల స్థలాలకి ఇప్పించగలరని వినతి పత్రం**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలో మండల తహసిల్దార్ మద్దసాని రమేష్ కు చిగురుమామిడి మాదిగ కుల సభ్యులందరం కలిసి వినతి పత్రం అందజేశారు.చిగురు మామిడి గ్రామ శివారు పాంబండ దగ్గర్లో గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 840, 841 లో ఉన్న ఆక్రమణకు గురైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆధ్వర్యంలోకి తీసుకొని నిరుపేదలైన మాదిగ కులస్తులకి ఇళ్ల స్థలాలకి ఇప్పించగలరని, ముఖ్యంగా మాదిగలకే చెందడానికి గల కారణం సమాజంలో మాదిగలు తర తరాల నుండి ఎదుర్కొంటున్న కుల వివక్ష తరాలు బారిన ఆర్థిక స్థితిగతులు మారకపోవడం ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో చెందకపోవడం వలన మాదిగ ఇంకా సమాజంలో వెనుకబడి ఉన్నారు.ఉండడానికి సరైన ఇండ్లు లేకపోవడం, ఇట్టి విషయంపై గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ల దృష్టికి తీసుపోయి మాదిగ కుటుంబాలకు న్యాయం జరిగే విదంగా కృషి చేయాలనీ శనివారం నాడు చిగురుమామిడి మండల తహసీల్దార్ శ్రీ ముద్దసాని రమేష్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ కులస్తులు బెజ్జంకి అంజయ్య, వేల్పుల సంపత్ (అధ్యక్షులు, మాదిగ సంగం)బెజ్జంకి రాంబాబు, జిల్లాల రమేష్, కాశపాక ఆంజనేయులు, బెజ్జంకి కుమారస్వామి, జిల్లాల భగవాన్ ప్రసాద్,జిల్లాల రమేష్,బెజ్జంకి శేఖర్,వేల్పుల దినేష్,దుల భగత్, వేల్పుల రాములు,బెజ్జంకి సుధాకర్, వేల్పుల అరవింద్, బెజ్జంకి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతి సాంప్రదాయాల ప్రాముఖ్యత బతకమ్మ

**- మాజీ సర్పంచ్ రమేష్**

**సూర్య బోయినపల్లి**



మండల తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్ సాంస్కృతి సాంప్రదాయాల ప్రాముఖ్యత ప్రపంచానికి చాటి చెపుతున్న తెలంగాణ బతుకమ్మ సాంస్కృతికి ప్రతిక పండుగ అని కొనియాడారు.ప్రజల జీవితాలు ఆనందంగా ఉండాలని అక్కాచెల్లెళ్లకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అందర్నీ ఒకే వేదికపై తీసుకొచ్చే పండుగ బతుకమ్మ అని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ బస్టాండ్ ఆవరణలో గల వైన్స్ సమీపాన మూల మలుపు రోడ్డుపై ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వద్లూరి నాగేష్, వద్లూరి లక్ష్మిలకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వేములవాడకు చెందిన నాగేష్, లక్ష్మిలు శనివారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని విధులు నిర్వహిస్తున్న తన కూతురు వద్దకు వచ్చి తిరిగి వేములవాడ వెళుతుండగా వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై మూలమలుపు కావడంతో తిమ్మాపూర్ నుండి వేములవాడ వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో నాగేష్ లక్ష్మి లకు తీవ్ర గాయాలు అయ్యాయని వెంటనే 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ లో వేములవాడ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది పైలెట్ తోట నరేందర్,ఈయం టీ గణేష్ నాయక్ ఉన్నారు.

## పూలనే దైవంగా పూజించే సంస్కృతి తెలంగాణకు సొంతం

**- పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వప్రాథమిక పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముకేశ్, మర్రిగడ్డ ఎస్సి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, ఎనుగల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణా రెడ్డి, రామారావు పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అలాగే మండలం లోని నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ ల ఆధ్వర్యంలో అయ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం రోజున ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సేకరించిన పూలతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి బతకమ్మను పేర్చారు. బతుకమ్మ యొక్క గొప్పతనము అందుకు సంబంధించిన చరిత్రను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వివరించారు. పూలనే దైవంగా పూజించే సంస్కృతి తెలంగాణకే సొంతమని వారు తెలియజేశారు. ఈ వేడుకలలో విద్యార్థుల తల్లులు కూడా ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## కేరింతలు..హుషారుగా..ఫ్రెషర్స్ డే..

**సూర్య గంభీరావుపేట**




హెూరెత్తించే మ్యూజిక్, అదిరేటి స్టెప్పులు.. ర్యాంప్ పై క్యాట్ వాక్.. ట్రెడిషనల్ ఫ్యాషన్ షో లతో విద్యార్థులు ఆలరించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో హుషారుగా గడిపారు.

# మోడీ దీపావళి కానుక జీఎస్టి తగ్గింపు

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు

సూర్య జగిత్యాల ప్రతినిధి

మోడీ దేశ ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక జీఎస్టి తగ్గింపు అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు అన్నారు.బిజెపి జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో జీఎస్టి ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ ఓరుగంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పన్నులు తగ్గింపుపై శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ140 కోట్ల భారత ప్రజలకు దీపావళి కానుకగా జీఎస్టి పన్నులను తగ్గింపు చేస్తున్నారని ఈ తగ్గిన పన్నుల సెప్టెంబర్ 22వ తేదీ నుండి అమలు అవుతాయని అన్నారు.



వ్యవసాయ సంబంధిత మొదలైన, విద్య వైద్య రంగాల మొదలైన గృహ ఉపకరణాలు వంట సామాగ్రి మొదలైన వాటిపై 0-5% ఇల్లు నిర్మాణ సామాగ్రి, వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు మొదలైన వాటిపై 0-18% విధంగా పన్నులు అమలు అవుతాయని వివరించారు. మోడీ దీపావళి కానుకగా పన్నులు తగ్గిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దసరా దీపావళి కానుకగా ఆర్టీసీ బస్సు చార్జీలను భారీగా పెంచింది అని అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగము, విద్యారంగము అత్యంత దయానియ మైన స్థితిలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టి వేస్తుందని అందుకు నిదర్శనమే ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న వందల కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులను ఆసుపత్రులకు చెల్లించకపోవడం, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను అత్యంత చులకనగా చేసి సరిపడా ఉపాధ్యాయులను, సిబ్బందిని నియమించక పోవడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్,పిల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నబొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, ధోనికెల నవీన్, సుంచు సురేష్, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,గంగుల కొమురెల్లి ఆముదరాజు పాల్గొన్నారు.

## ఊషన్నపల్లి పాఠశాలలో నవోదయ పుస్తకాల పంపిణీ

### - సేవా భావాన్ని చాటుకున్న డాక్టర్ ఏ గోలపు సదయ్య గౌడ్

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్న పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్ష పుస్తకాలు కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన శనివారం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వచ్చి విద్యార్థులకు నవోదయ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు విద్య చాలా అవసరమని, ఆర్థిక కారణాల వల్ల నిరుపేద కుటుంబాలకు చదువు భారం కాకూడదని, భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించినట్లయితే నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆయన అన్నారు. నిరుపేద విద్యార్థుల చదువు, ఇతర విద్యా సంబంధిత అవసరాల కోసం ఏగోలపు కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు మట్టిలో మాణిక్యాలాంటి విద్యార్థులకు నవోదయ బుక్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి నవోదయ పుస్తకాలు అందజేసిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్‌కు ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎర్ల స్రవంతి, కూస రాజు, గుర్ల నరేష్, మేడిద సంజీవ రెడ్డి, మంద తిరుపతి, పెండ్లి సాయికిరణ్, కూస చిన్న రాజు, ఎర్ర రాజిరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచేదాకా పోరాటం ఆగదు

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్

సూర్య కాల్వ శ్రీరాంపూర్

వితంతు,వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల పెన్షన్ పెంచే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం డి జాయిద్ కు పెన్షన్ దారులతో కలిసి వినతి పత్రం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ వికలాంగుల వృద్ధుల వితంతుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచే వరకు పోరాటం ఆగదన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము తమ ఎన్నికల మేనిఫెస్టోలో వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇచ్చిన ప్రకారం తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు బైరి రామ్మూర్తి, మేడి మల్లయ్య, విరగోని శంకర్, కుందేళ్ళ లక్ష్మి, రాచకొండ హేమలత, జీడీ పద్మ,పేరుమల్ల జమున, కనకయ్య, ప్రమీల, కొమురమ్మ, మేడి లక్ష్మి, పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

సూర్య జగిత్యాల టౌన్



వయోవృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు శనివారం ఆర్డీవో పి.మధుసూదన్ విచారణలు నిర్వహించారు. సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ, జగిత్యాల రూరల్ మండలం కన్నపూర్ గ్రామానికి చెందిన ఎదురుగట్ల లచ్చవ్వ, జగిత్యాల పట్టణముకు బోనగాని గౌరవ్వల కేసులను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు, కూతుర్లకు, అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011,సెక్షన్ 24 పై సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు.తులసి వెంకటవ్వ కేసులో ఆమె చిన్న కొడుకు తల్లికి ఇవ్వాల్సిన రూ.3 లక్షలు చెల్లింపుతో పాటు ఆమె ఇద్దరు కొడుకులు పోషణ ఖర్చుల కింద నెలకు రూ.5 వేలు చెల్లిస్తూ ఆమెను తన ఇంటిలోనే ఉంచుకోవాలని తీర్పు నిచ్చారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఆర్డీవో హెచ్చరించారు.ఈ విచారణలో వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ,ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య,సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి.హన్మంత్ రెడ్డి,ప్రకాశ్ రావు,విఠల్, పాల్గొన్నారు.

## 23వ తేదీన దసరా అడ్వాన్స్ చెల్లింపు

సూర్య సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులకు ఈ నెల 23వ తేదీన దసరా అడ్వాన్స్ యాజమాన్యం చెల్లించనుంది. రెగ్యులర్ ఉద్యోగులకు రూ.25 వేలు, ట్రైనింగ్ ఉద్యోగులకు రూ.12,500/- పండుగ అడ్వాన్స్ చెల్లించడానికి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. ఈ అడ్వాన్స్ ప్రతి నెల తిరిగి ఉద్యోగుల దగ్గర నుండి రికవరీ చేస్తారు.

## లాభాల వాటా 35 శాతం చెల్లించాలని ముఖ్యమంత్రి కి వినతి

సూర్య సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని సిపిఐ పక్షనేత కూనంనేని సాంబశివరావు కలిసి వినతిపత్రం అందజేశారు. లాభాల వాటా లో యాజమాన్యం జాప్యం చేస్తుందని, వెంటనే లాభాల వాటా 35 శాతం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వి.సీతారామయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు

### - పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

సూర్య జగిత్యాల ప్రతినిధి



రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు విశ్రాంత ఉద్యోగులకు త్వరలోనే హెల్త్ కార్డులు రాబోతున్నాయని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల జగిత్యాల్ లో పనిచేయుచున్న కె శ్రీలత స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం ) ఉద్యోగ విరమణ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ కార్డుల విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని ఉద్యోగ ఉపాధ్యాయుల కొంత కాంట్రిబ్యూట్ చేస్తే ప్రభుత్వం కూడా అంతే ఇచ్చి హెల్త్ కార్డులు ఇచ్చేందుకు మంత్రుల సబ్ కమిటీ హామీ ఇచ్చిందని అన్నారు హెల్త్ కార్డుల తొ 3. 5 లక్షల మందికి మేలు జరుగుతుందని వారన్నారు. హెల్త్ కార్డుల తో కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స పొందవచ్చని వారన్నారు. హెల్త్ కార్డులు గురుకుల ఆదర్శ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఈ స్కీము వర్తిస్తుందని వారన్నారు. అనంతరం శ్రీలతని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రజిత, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యా దేవి, పద్మ, సంజీవరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలి

### - సిడిపిఓ మమత

సూర్య జగిత్యాల ప్రతినిధి



పోషకాహారంపై ప్రతి మహిళ అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఉండాలని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. పోషణ మాసం లో భాగంగా ప్రీస్కూల్ పిల్లల అపార్ ఐడి కార్యక్రమాన్ని శనివారం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత గర్భిణీలు ,బాలింతలు ,చిన్నపిల్లలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. స్థానికంగా దొరికే ఆహార పదార్థాలను ఉపయోగించి తయారుచేసిన వంటకాలను నిత్యం ఆహారంలో తీసుకునే విధంగా తల్లులకు అవగాహన కల్పించారు. నిత్యం తీసుకునే ఆహారంలో చక్కెర ,ఉప్పు ,నూనె వినియోగం, మసాలా పదార్థాల వినియోగాన్ని తగ్గించాలన్నారు. పోషకాహారం తీసుకోకపోవడం వల్ల ఒబేసీ టీ వస్తుందని, దానివల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. తల్లులు వారి కుటుంబ సభ్యుల పోషకాహారం పట్ల తప్పనిసరిగా శ్రద్ధ వహిస్తూ పెరటి తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించేలా ప్రతినెలా తప్పనిసరిగా వారిని అంగన్వాడీ కేంద్రానికి తీసుకుని వచ్చి వారి పోషణ స్థితిని తెలుసుకుంటూ అందుకు తగిన విధంగా పిల్లలకు పోషకాహారాన్ని అందించే కార్యక్రమాలు రూపొందించాలని వివరించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల ప్రీస్కూల్ పిల్లలకు పోషణ్ ట్రాకర్ యాప్ లో అపార్ ఐడి చేశారు.ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ సనా సుల్తానా, ఎం ఎల్ హెచ్ పి అనూష, ఏఎన్ఎం శిరీష, శ్రీశైల,అంగన్వాడి టీచర్స్ పద్మారాణి, జమున, శైలజ,ఆశా కార్యకర్తలు హేమలత, సత్యవాణి, రేవతి గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఊషన్నపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయాన్నే పిల్లలు అందంగా ముస్తాబై బతుకమ్మలతో పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మ్యూజిక్ సిస్టం ఏర్పాటు చేయడంతో బతుకమ్మ పాటలకు పిల్లలు దరువులు వేశారు. ఆనందోత్సాహాలతో చిందులు వేశారు. బతుకమ్మ, ఉయ్యాల, కోలాటపాటలతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, అవి మన వారసత్వ సంపదలని అన్నారు. అందుకోసమే ముందస్తుగా పాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, పిల్లలు వారి తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఆర్థిక కారణాలతో

# నాణ్యమైన విద్యకు దూరం కాకూడదు

## - ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు

**సూర్య కరీంనగర్**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సప్తగిరి కాలనీలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐఐటి, జీ, నీట్ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ అందించిన యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు క్రమశిక్షణ, వినయం, విధేయత సహజ లక్షణంగా ఉంటాయని, విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా వెలుగొందుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా నూతన విద్య అవకాశాలను అందిపుచ్చుకోవాలని అప్పుడే కాలంతో పోటీ పడుతూ సమాజంలో తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకుంటారని తెలిపారు. అందువల్ల



కేవలం పేదరికం కారణంతో విద్యార్థులు ఎవరు నాణ్యమైన విద్యకు దూరం కాకూడదనే ఆలోచనతో తాను ఈ విలువైన స్టడీ మెటీరియల్ను అందించుటకు ముందుకు వచ్చానని పేర్కొన్నారు. విద్యార్థులు ఏ విషయంగా కూడా నిరూత్సాహపడకూడదని ఫీల్డ్ ట్రిప్ కు వెళ్లే విద్యార్థులకు తాను ఉచితంగా బస్సులను అందిస్తానని అంతేకాకుండా పదవ తరగతిలో 10 జీపీఏ లేదా 570 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో ఉచిత ఇంటర్మీడియట్ విద్యను అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు యాదగిరి శేఖర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ పుస్తకాల వితరణ కార్యక్రమంలో సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రాజేందర్ ఉపాధ్యాయులు గాజుల రవీందర్, తూముల తిరుపతి ,మంజూర్ అలీ,ప్రసాద్ రావు, గీత, అన్నపూర్ణ,రామారావు, శ్రీనివాస్,శంకరయ్య, అపోలీనా, పద్మజ,భారతి, విజయలక్ష్మి,షబానా, మమత, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ఓగులాపూర్‌లో ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ - మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో 5లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి శనివారం కొబ్బరికాయలు కొట్టి ముగ్గు పోసి,భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తుందని ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యంగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 5లక్షల రూపాయలతో ఓపెన్



జిమ్ ను మంజూరు చేశారని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను గ్రామాలలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఓపెన్ జీమ్ లను మంత్రి మంజూరు చేశారని గుర్తు చేశారు. యుద్ధ ప్రాతిపదికన ఓపెన్ జిమ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తిరుపతి రెడ్డి తెలిపారు. తమ గ్రామానికి ఓపెన్ జిమ్‌ను మంజూరు చేసిన మంత్రికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిన వేణు,కాంగ్రెస్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఏంద్రా అనిల్,ఏలేటి వెంకట్ రెడ్డి, ఎనగందుల లక్ష్మణ్,అందే సురేష్, బద్దం సుధాకర్ రెడ్డి,ముస్కు తిరుపతిరెడ్డి,బూడిద వెంకట్, మహేందర్,పెద్దపల్లి రాజయ్య,కవ్వంపల్లి రాము, లక్ష్మణ్,హరీష్,తాటిపల్లి అంజయ్య,బూడిద మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కవ్వంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 31 మంది మైనింగ్ అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో 31 మంది మైనింగ్ అధికారులను బదిలీ చేస్తూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 07 వ తేదీన సింగరేణి లో "అధికారుల పోస్టు" ల భర్తీకి ఎదురుచూపులు అనే కథనం సూర్య దిన పత్రికలో ప్రచురితం కాగా యాజమాన్యం స్పందించి బదిలీలు చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఎజిఎం పి.వీరభ ద్రరావును మణుగూరు లోని పీకే ఓసీపీ పీవో గా, దివ్వ వెంకటరామారావు ను మణుగూరు ఎస్వోటు జిఎంగా, డిప్యూటీ జిఎం కె.చంద్రశేఖర్ ను ఆర్జీ-1 ఎస్వోటు జిఎం గా, డి.శ్రీనివాసాచారి

**సూర్య ఎఫెక్ట్**

ని మణుగూరు కెపియుజి ఏజెంట్ గా, జె.వేణుమాధవ్ ను మణుగూరు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా, ఏ.కృష్ణ మోహన్ రావు ను కార్పొరేట్ సిసిఓ గా, బొల్లం శ్రీనివాస్ ను ఆర్జీ-3 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా, సి.ఆర్.బి.ప్రసాద్ రావు ఇల్లందు జెకె ఓసీపీ పీవో గా, ఈ.శ్రీనివాస్ ను మణుగూరు ఓసీపీ పీవో గా బదిలీ చేశారు. ఎస్.ఓ.ఎం మెరుగు ఉమా శంకర్ ను కార్పొరేట్ పర్చేస్ కు, డి.రాంబాబు ను భూపాలపల్లి కెటికే ఓసీపీ-3 మేనేజర్ గా, కట్ట శ్రీధర్ ను కార్పొరేట్ ఆర్ అండ్ డి కి, ఏ.నారాయణ ను భూపాలపల్లి కెటికె-6 మేనేజర్ గా, సునీల్ కుమార్ ను భూపాలపల్లి కెటికె-8 ఇంక్లైన్ మేనేజర్ గా, జి.సంపత్ ను భూపాలపల్లి కెటికే ఓసీపీ-3 ఆపరేషన్ మేనేజర్ గా, మాచర్ల రమేష్ ను భూపాలపల్లి కెటికే-5 మేనేజర్ గా, హస్తి పెంచలయ్య ను అడ్రియాల మేనేజర్ గా, తదితర అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### నారాయణ పాఠశాలలో

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ సంస్కృ తి సంప్రదాయా లకు నిలువెత్తుగా బతుకమ్మ పండుగను సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నారా యణ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగు రంగుల తీరొక్క పూలచే బతుకమ్మను అందంగా అలంకరించి బతుకమ్మ చుట్టూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అందరిని అలరింపచేశారు. బతుకమ్మ పాటలతో పాఠశాల వాతావరణం ఆధ్యాత్మిక ఉల్లాసంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో జియం గోపాల్ రెడ్డి,డీజీఎం వెంకట రమణారెడ్డి, ఏజీఎం చైతన్య రావు,ఆర్ ఐ సత్యనారాయణ రావు, ప్రిన్సిపాల్ శాంతి కిరణ్,ఏవో రాజేశం,డిన్ నవీన్,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రూసో బీఎడ్, డీఎడ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు...

**సూర్య బోయినపల్లి**

వెంకట్రావు పల్లిలోని రూసో బీఎడ్ డీఎడ్ ముందస్తు బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో ఆడి పాడి సందడి చేసి, అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దేవేందర్, విద్యార్థులకు బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను వివరించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగలో ప్రతి రోజూ ప్రత్యేకమైన బతుకమ్మలు..ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయ బతుకమ్మ, చివరగా సద్దుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్, అధ్యాపకులు రాజ్ కుమార్, సురేష్, మోహన్, బాలయ్య, మౌనిక, సత్యం, ప్రసాద్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఆసరా చేయూత పెన్షన్ పెంపుదల కొరకై నిరసన

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసరా పెన్షన్ అమలు చేయాలని నిరసన వ్యక్తం ఎమ్మార్పీఎస్ నాయకులు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని 2000 ఉన్న ఆసరా పెన్షన్ 4000 రూపాయలు, వికలాంగుల పెన్షన్ 4000 ఉన్న పెన్షన్ 6000 రూపాయలు,అలాగే డయాలసిస్, కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు, 15వేల రూపా పెంచి ఇవ్వాలని, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్నా అర్హులు అయినవారికి, మంజూరు చేసి, మాట నిలబెట్టుకోవాలని,దారుల పక్షాన, ఎం.ఆర్.పి.ఎస్, వి హెచ్ పి ఎస్, సి పి హెచ్ పి ఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో, ఎమ్మార్వో లకు, కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఇ.ఎస్, విలేజ్ ప్రెసిడెంట్, ఇంచార్జ్ అంబాల పోషాలు, కో యించార్జ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు ముందస్తుగా వేతనాలు చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకి ముందస్తుగా యాజమాన్యం వేతనాలు చెల్లించాలని ఆర్జీ-3 ఎస్వోటు జిఎం రామ్మోహన్‌కు సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ) సెంట్రల్ సెక్రటరీ, ఆర్జీ-3 ఇంచార్జ్ ఉడత శంకర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ కిరణ్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ అయినటువంటి దసరా అక్టోబర్-02వ తేదీన కావడం వలన కాంట్రాక్టు కార్మికుల యొక్క అవసరాల నిమిత్తం ముందస్తుగా వేతనాలు చెల్లించాలని లేదా పదివేల రూపాయలు అడ్వాన్స్ మాదిరిగా చెల్లించాలని కోరారు.

## ప్రజల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి

### - ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజల సహకారంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం ఉదయం పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ప్రజలందరిదని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక, భౌతిక వసతుల కోసం తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆర్థికంగా, వస్తురూపేనా సాయం అందించాలని ఆయన కోరారు. దసరా సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పూర్తయిన పాఠాలను ఇంటి వద్ద చదివించాలన్నారు. పిల్లలు చదివిన అంశాలను మరిచిపోకుండా ప్రతిరోజు వాటిని అభ్యాసం చేయిస్తుండాలన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఏఏపిసి చైర్పర్సన్ పెండ్లి సరూప, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## అన్నపూర్ణలో 3.29 టిఎంసిలు

**సూర్య. ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి గత రెండు రోజులుగా నీటి ఎత్తిపోత నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 3.29 ల టిఎంసి నీరు చేరడంతో నిండు కుండైంది. నీటిని నిల్వవుంచారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య చందుర్తి**

మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల, మండలంలోని లింగంపేట మహెూ దయ ఇంగ్లిష్ మీడియం, జోగాపూర్ వాగ్దేవి ఇంగ్లిష్ మీడియం, మల్యాలలోని ప్రతిభ విద్యాలయం పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు నూతన వస్త్రాలంకరణలో తీరక్క పువ్వు లను తీసుకువచ్చి ఉపాధ్యాయుల సహాయంతో బతుకమ్మలను తయారు చేశారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో బతు కమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొని గౌరమ్మ పాటలతో నిమజ్జనం చేశారు. ఆదివారం నుండి దసరా సెలవులు ప్రారంభం కావడంతో పాఠ శాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్‌లు పత్తిపాక నాగరాజు, ఏనుగుల కృష్ణ, రాజూరి సద్గుణచారి తెలిపారు.